




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 24, ఆగస్టు, 2025




## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని, అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. 2వ పేజీలో...

## దేశానికి అనేక మంది ప్రజా ఉద్యమకారులు అందించిన సురవరం



- విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుదిగా ఎదిగిన సుధాకర్ రెడ్డి
- సురవరం ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతినబూనుదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





**సంతానం లేని దంపతులకు ఏకైక చిరునామా**

# "బిలీఫ్ హాస్పిటల్"




- సౌత్ ఇండియాలో మొదటి ఐవిఎఫ్ మిషన్ టైమ్ లాప్స్ సదుపాయం
- రెండు తెలుగు రాష్ట్రాలలో 75% ఐవిఎఫ్ సక్సెస్ రేట్
- నార్మల్ డెలివరీ కి మొదటి ప్రాధాన్యత
- పేద మధ్యతరగతి వాళ్లకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించడం మా లక్ష్యం డాక్టర్ ఎంబి శృతి ముప్వ



**ABDULKALAM INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES**

(Approved by AICTE, New Delhi ; Affiliated to JNTUH, Hyderabad, an ISO 9001: 2015 Certified Institution)

Vepalagadda (V), Sujatha Nagar (M), Bhadradri Kothagudem (Dist),TS.PIN-507120

Ph. No's: 9133397892,8639164084,9704545494.

Website: www.akits.ac.in , Email: akits.org@gmail.com

**SPOT ADMISSION**

**B.TECH. (2025-26)**

**(23.08.2025 - 10.30 AM)**

**CSE,CSD,EEE,CIVIL,MECH,MING,AIML,ECE**

* The seats will be filled as per the guidelines issued by the Convener, TGEAPCET-2025 (Admissions). An additional processing fee Rs. 1200/- and Rs. 2,000/- shall be collected from the TGEAPCET-2025 qualified and non-qualified candidates respectively after the spot admission made.

Date: 23.08.2025.

Sd/-

Secretary & Correspondent

సూర్య
www.suryaa.com
ఆదివారం 24, ఆగస్టు, 2025

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

మొదటి పేజీ తరువాయి



వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన,డిపిఓ చంద్రమౌళి,డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు,మున్సిపల్ కమిషనర్లు, కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, కోశాధికారి వందనపు శ్రీధర్, జి. సత్యనారాయణ, కొల్లు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలి




## పోలీస్ అధికారులందరూ పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

## శాంతి భద్రతలకు విఘాతం కలిస్తే కఠిన చర్యలు

## నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య, (మేజర్ న్యూస్) –** అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు. గణపతి శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం, టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణ కోసం సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# చెరువుకట్టపై మొక్కలు నాటిన హరిత మిత్ర మహిళలు

## పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్



**ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక ఇల్లందులపాడు తాగునీటి చెరువు కట్టపై శనివారం హరిత మిత్ర మహిళలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమి షనర్ చింతా శ్రీకాంత్ మాట్లాడుతూ మొక్కలు నాటిన వెంటనే ప్రతిరోజు వాటికి నీళ్లు పోయాలని, అదేవిధంగా మొక్క పెరిగే వరకు పశువులు తినకుండా కాపాడవలసిన బాధ్యత హరిత మిత్ర మహిళల పైననే ఉన్నదన్నారు. మొక్కలు పెరిగి పెద్దవైతే చెరువుకట్టపై మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకుష్ షావలి, డిఈ మురళి, ఏ ఈ అలీ, ఆర్ఐ శ్రీనివాసరావు, ఎన్విరాన్మెంట్ అధికారి అతహార్, శానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య, ఆర్పి, ఓబి మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యటించిన నెయిల్ అడ్వెంచర్ పంకజ్ కుమేరియా బృందం






**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య, (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు కొత్తగూడెం జిల్లాలోని పలు మండలాలలో పూణేకు చెందిన నెయిల్ అడ్వెంచర్ పంకజ్ కుమేరియా బృందం శనివారం పర్యటించింది. ఈ సందర్భంగా బృందం ముందుగా పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. కిన్నెరసాని పర్యాటక కేంద్రానికి వచ్చే సందర్శకుల కోసం జిప్ లైన్ ద్వారా ద్వీపం వద్దకు చేరుకునే విధంగా ఏర్పాటు చేసేందుకు బృందం పరిశీలన చేసింది. అదే విధంగా మణుగూరు ప్రాంతంలోని రథం గుట్ట, ఇల్లందు ప్రాంతంలో నీ ఊరగుట్ట లను సందర్శించి పరిశీలించారు, అటవీ ప్రాంతాలలో ప్రజలు, ముఖ్యంగా యువకులకు ఎలాంటి సౌకర్యాలు అవసర మో వాటిని గుర్తించి జిల్లా కలెక్టర్ కు నివేదికను కుమేరియా బృందం అందించిన అనంతరం పలు అంశాలపై చర్చించినట్లు జిల్లా యువజన క్రీడల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందం వెంట వివిధ శాఖలకు చెందిన ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికి తీరనిలోటు

## రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, మాజీ ఎంపీ, సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి శనివారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన సురవరం చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, దేశ రాజకీయాల్లో ముఖ్యంగా వామపక్ష రాజకీయాల్లో వారు క్రియాశీలక పాత్ర పోషించారని, వారి మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీ గా ఎన్నికైన సురవరం ప్రజా సమస్యల విషయంలో నిరంతరం ముందుండి పోరాటం చేశారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు.

# ఇల్లందు కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్



**ఇల్లందు ఆర్‌సి, సూర్య(మేజర్‌న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ శనివారం ఇల్లందు కోర్టును సందర్శించారు. ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణంలో మొక్కలు నాటారు. గత ఐదు నెలలుగా నిర్మాణంలో ఉన్న మరమ్మత్తు పనులను అయన పర్యవేక్షించారు. పెండింగ్లో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ లను ఆదేశించారు. పలు రికార్డులు పరిశీలన చేశారు.అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇల్లందు కోర్టుకు కక్షిదారుల కొరకు న్యాయవాదుల కొరకు శౌచాలాయాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసిన అనంతరం తేనేటి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాతో పాటు ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు దంతాల ఆనంద్, పెద్దూరు నరసయ్య, ఎస్.వి. నరసయ్య, పి. గోపీనాథ్, కే. నారాయణ, పి.బాలకృష్ణ, ఎస్. వెంకటేశ్వర్లు, బి. రవికుమార్ నాయక్, ఎస్. సత్యనారాయణ దొర, ఎస్. బన్సీలాల్, ఏవో జె. కిరణ్ కుమార్, జిల్లా కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పంపిణీ చేసిన మహిళా కాంగ్రెస్ నాయకురాలు గోచికొండ శ్రీదేవి



**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో శనివారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు, ఇల్లందు ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు గోచికొండ శ్రీదేవి వార్డులోని ప్రతిఇంటికి మొక్కలు పంపిణీ చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్డులోని జేకే క్వార్టర్లు, వెంగళరావు కాలనీ, మొదలగు ఏరియాలలో మొక్కల పంపిణీ చేయడం జరిగిందనీ, మొక్కలను తీసుకున్న ప్రతిఒక్కరూ వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ ఉపేందర్, వార్డుమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయాల భవనాల నిర్మాణానికి సహకరించండి

### కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లాలోని చంద్రుగొండ, దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వీరబాబు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారన్నారు. వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథంలో సాగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి,మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్,చిట్టిబాబు, పగడాల రాంబాబు, అత్తులూరి రాంబాబు మాజీ సర్పంచ్, శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని ఎర్రని కిరణం

### మూడోసారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సయ్యద్ సలీం




**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు సయ్యద్ సలీం కు రాష్ట్ర సమితి సభ్యుడిగా మూడవసారి స్థానం దక్కింది. మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 4వ మహాసభలో అశ్వారావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం ముచ్చటగా మూడోసారి సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంతోకాలంగా ప్రజలతో మమేకమై ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ, భూ పోరాటాలకు పురిటి గడ్డ అయిన సిపిఐ అశ్వరావుపేటలో పార్టీని ముందుండి నడిపిస్తూ, సుమారు 1000 మంది పేద బడుగు బలహీన వర్గాల ఇల్లు లేని ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారికి నివాసాలను ఏర్పాటు చేయడానికి కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న సయ్యద్ సలీంకు సిపిఐ రాష్ట్ర సమితిలో చోటు దక్కటంతో సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ సలీం మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై ప్రజల కోసం పోరాటం చేస్తూ పదవులకు అతీతంగా సిపిఐ పార్టీలో ప్రయాణం కొనసాగిస్తూ వస్తున్నామని, ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీని వీడకుండా పార్టీని ముందుకు నడిపించడానికి అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. భవిష్యత్తులో అశ్వారావుపేట నియోజకవర్గంలో అదేవిధంగా రాష్ట్రంలో సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సురవరంకు ఘన నివాళి



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) –** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి (83) అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతిచెందారు. సుధాకర్ రెడ్డి మృతిపట్ల సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో నాయకులు కార్యకర్తలు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించి అయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి రాజకీయ, సామజిక జీవితమంతా ప్రజల సమస్యలకోసం, అసంఘటిత రంగ కార్మికులు,గిరిజనులు, సింగరేణి కార్మికులు, రైతుల హక్కులకోసం అంకితం చేశారని, సమాజంలో అసమానతలపై, దోపిడీ వ్యవస్థలపై అలుపెరగని పోరాటం సాగించారని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి అంచెలంచెలుగా జాతీయ నాయకుడిగా ఎదిగారని, తొమ్మిదేళ్లపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అయన వామపక్ష ఐక్యతకు కృషిచేశారని, దేశంలో ఆర్థిక అసమానత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పోరాటం సాగించారని కొనియాడారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన సురవరం చట్ట సభలో ప్రజల వానిని బలంగా వినిపించి సమస్యల పరిస్కారంలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. నిబద్దత, నిరాడంబర జీవనశైలికి సువరవం ప్రతిరూపమని, అయన పోరాట చరిత్ర నేటితరం యువతకు, వామపక్ష కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, అయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, గెడ్డాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యాండ్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డికి సీపీఐ శ్రేణుల నివాళి



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతికి ఇల్లందు సిపిఐ నాయకులు శనివారం పట్టణంలోని విఠల్రావు భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్యలు మాట్లాడుతూ విద్యార్థిదశలోనే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా మొదలైన ఆయన ప్రస్థానం నల్గొండ లోక్ సభ అభ్యర్థిగా 1988, 2004 పోటీచేసి గెలుపొందారనీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా పనిచేశారన్నారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా వామపక్షాలు నిర్వహించిన పోరాటంలో కీలకపాత్ర పోషించారనీ 2012లో పాట్నాలో జరిగిన జాతీయ మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా సైతం ఎన్నికయ్యారనీ మూడుదఫాలుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తెలుగునేతగా ఉన్నారనీ తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలోనూ కీలక భూమిక పోషించారని, తన జీవితాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన మహానుభావుడు సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, రాష్ట్ర గిరిజనసంఘం నాయకులు గుగులోత్ కృష్ణ, సిపిఐ నాయకులు మోజెస్, బుల్లి కొమరయ్య, మంచాల వెంకటేశ్వర్లు, తాండ్ర లక్ష్మీనారాయణ, వడ్ల శీను, ఎస్కే వలి, ఆలం రాఘవేంద్రరావు, ఆంజనేయులు గౌడ్, రాందాస్, సాంబమూర్తి, యాదగిరి, హమాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సురవరం మృతి పార్టీకి తీరని లోటు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ అగ్ర నేత,మాజీ జాతీయ కార్యదర్శి. నల్లగొండ జిల్లా రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యులుగా పనిచేసిన సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటుని, సిపిఐ జిల్లా నాయకులు గుగులోతు. రామచందర్ శనివారం తెలిపారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించి, వారి కోసమే పనిచేసిన సుధాకర్ రెడ్డి ఇంక లేరంటే నమ్మలేకపోతుమన్నారు. కమ్యూనిస్టు పార్టీలో అంచలంచలుగా ఎదిగి, సిపిఐ జాతీయ కార్యదర్శి స్థాయికి చేరారన్నారు.ఏ పదవిలో ఉన్న విలువలతో, రాజీ పడకుండా విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, కార్మిక నాయకుడిగా, ఉద్యమ నేతగా, క్రియాశీలక నాయకుడు,పార్టీకి పనిచేసిన సుధాకర్ రెడ్డికి ఘన నివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు టేకులపల్లి



మండల సమితి తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల సహాయ కార్యదర్శి ఐత శ్రీరాములు ,గుగులోతు శ్రీను, మల్లయ్య,శ్యాం బాబు, ప్రసాద్,చింటూ ,సోనీ ,హాంజీ, సంతోషమా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఈఈ కార్యాలయాన్ని దమ్మపేటలో ఏర్పాటు చేయాలి..

### మండల రైతులు అభ్యర్ధన



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - అశ్వరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన విద్యుత్ ఈఈ కార్యాలయం జిల్లాలోని పాల్వంచలో కొనసాగిస్తున్నారు. ఆ కార్యాలయాన్ని నియోజకవర్గ కేంద్రం అశ్వరావుపేటలో లేదా దమ్మపేటలో ఏర్పాటు చేయాలని మండల రైతులు సంబంధిత ఉన్నతాధికారులకు వేడుకుంటున్నారు. అధిక శాతం రైతాంగం ఉన్న అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లో ఈ ఈ కార్యాలయం లేకపోవడం తో రైతులు విద్యుత్ మంజూరు విషయంలో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో పామాయిల్ పంటలతో అశ్వరావుపేట, దమ్మపేట మండలాలు సస్యశ్యామలంగా మారాయి. ఈ క్రమంలో ఇంకా అధిక శాతం పామాయిల్ సాగుపై రైతులు దృష్టి సారించడంతో పంటలను అభివృద్ధి చేసే దిశలో మోటారు విద్యుత్తులకు ఎస్టిమేషన్, విద్యుత్ శాంక్షన్ కొరకు సుమారు 70 కిలోమీటర్లు దూరంలో ఉన్న పాల్వంచ ఈ ఈ కార్యాలయానికి వెళ్లడం ఇబ్బందికరంగా మారిందని రైతులు వాపోతున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించిన విద్యుత్ ఈఈ కార్యాలయం మండలంలో అధిక సబ్ స్టేషన్ లు ఉండటం చేత దమ్మపేట మండలంలోనే ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందని మండల రైతులు అభ్యర్థిస్తున్నారు. విద్యుత్ లైన్ల కొరకు దరఖాస్తులు చేసుకున్న రైతులు విద్యుత్ శాంక్షన్ లలో కొంత జాప్యం కావడంతో దరఖాస్తులు చేసుకున్న రైతులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో రైతుల కుటుంబాలు ఆనందోత్సాలలో ఉన్నాయని మండల రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఉండాల్సిన విద్యుత్ ఈఈ కార్యాలయాన్ని దమ్మపేట మండల కేంద్రంలో లేదా మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఉన్న సబ్ స్టేషన్ వద్ద ఈ ఈ కార్యాలయ నిర్మాణానికి ఐదు ఎకరాలు ప్రభుత్వ భూమి సిద్ధంగా ఉన్నట్లు పట్వారి గూడెం గ్రామ రైతులు తెలిపారు. ఈ విషయం సిఎండి వరంగల్ వారి వద్ద ఇప్పటికే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ చూపి ఈఈ కార్యాలయాన్ని మండలంలో ఏర్పాటు చేసేలా కృషి చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

# వంతెన నిర్మాణానికి ఇనుప సామగ్రిని సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ ఇవ్వలేదు

### ఇల్లందు ఏరియా డివైజియం (సివిల్) రవికుమార్




ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్‌న్యూస్) - స్థానిక ఇల్లందుల పాటు చెరువు అలుగు వంతెన నిర్మాణానికి సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఎలాంటి మెటీరియల్ ఇవ్వలేదని డివైజియం సివిల్ రవికుమార్ స్పష్టం చేశారు. వంతెన నిర్మాణానికి కావలసిన ఇనుప సామాగ్రి వివరాలను తెలపాలని కోరుతూ ఆర్టిఐ ద్వారా ఎమ్మార్పీఎస్ నాయకుడు సింగరేణి కాలరీస్ సంస్థ ను కోరగా అసలు ఎలాంటి సామగ్రి ఇల్లందు ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ నుండి ఇవ్వలేదని డివైజియం సివిల్ రవికుమార్ లెటర్ ద్వారా తెలిపిన విషయం విధితమే. అయితే ఇదే విషయాన్ని మళ్లీ సూర్య ప్రతినిధి అధికారిని అడగగా సివిల్ డిపార్ట్మెంట్ నుండి మెటీరియల్ ఇవ్వలేదని, జెకె 5 ఓసి లేక ఇతర డిపార్ట్ మెంట్ లనుండి ఇచ్చారేమోనని తెలిపారు. లక్షల విలువచేసే ఈ మెటీరియల్ ను ఎవరిచ్చారో ఇంకా అర్థం కాని పరిస్థితి నెలకొంది.డివైజిఎం సివిల్ చెప్పిన ప్రకారం సివిల్ డిపార్ట్మెంట్ మాత్రం ఇవ్వలేదని, అయితే సింగరేణిలో ఉన్న ఓసి, మెయిన్ స్టోర్స్, వర్క్ షాప్ల అధిపతులు ఇచ్చి ఉంటారేమోనని అనుమానం కలుగుతుంది. ఏది ఏమైనప్పటికీ ఆర్టిఐ ద్వారా సదరు వ్యక్తి అడిగిన దానికి సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా అధిపతి తన పరిధిలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లను తెలుసుకొని సమాధానం ఇవ్వవలసి ఉండగా ఒక సివిల్ డిపార్ట్మెంట్ మాత్రమే సమాధానం ఇవ్వడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణి ప్రాంతంలో అభివృద్ధి పనుల కోసం ఎవరైనా రాతపూర్వకంగా లెటర్ పెడితే విచారించి సంస్థ అధికారికంగానే చలానా పై సామాగ్రిని అందజేస్తారు. ఇదిలా ఉండగా వంతెన నిర్మాణం కోసం సింగరేణి సంస్థ ఇచ్చిన ఇనుప సామాగ్రి నిజమేనని, అయితే ఐరన్ పైపులు, ఇతర సామాగ్రి లారీ లోడు తీసుకువచ్చి దించి వెళ్లారని, అందులో బ్రిడ్జికి ఉపయోగించినది చాలా తక్కువేనని అక్కడి ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఆనాడు సంస్థ ఇచ్చిన చలానా బయటకు వస్తే వాస్తవ, అవాస్తవాలు బయటపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. బ్రిడ్జిని అడ్డుపెట్టుకొని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఐరన్‌ను వాడుకున్న దొంగలు ఎవరో సింగరేణి విజిలెన్స్ విభాగం వారు తేల్చాలని స్థానికులు, కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

# దేశానికి అనేక మంది ప్రజాఉద్యమకారులు అందించిన సురవరం

### విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుడిగా ఎదిగిన సుధాకర్ రెడ్డి

### సురవరం ఆశయాలు, ఆలోచనలను ముందుకుతీసుకెళ్లేందుకు ప్రతినబూనుదాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) - పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడేందుకు అనేక మంది ప్రజా ఉద్యమనాయకులను దేశానికి అందించిన ఉత్తమమైన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని, అయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షీణించి మృతిచెందారు. అయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించిన అనంతరం సుధాకర్ రెడ్డి పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ మట్టిలోనుంచి ఉద్భవించి, విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుడిగా ఎదిగి నాయకుడు సుధాకర్ రెడ్డి అని, విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూనే అనేక మందిని ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పోరాడే నాయకులుగా తీర్చిదిద్దిన నాయకుడు సురవరం అని కొనియాడారు. కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా పోరాటాల్లోనూ, ప్రజల పక్షాన పార్లమెంటులోనూ తన వానిని వినిపించి పరిపూర్ణమైన నాయకుడిగా తన జీవితాన్ని గడిపాడని, కార్మికులు, కర్షకులు, పేదల హక్కుల సాధనకోసం, సంక్షేమం కోసం అయన చేసిన పోరాటాలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఆర్థిక, సామాజిక, అసమానతలు లేని భారతావని నిర్మాణం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రపంచంలో మార్క్సిజం, కమ్యూనిజం తప్ప మరొక సైద్ధాంతిక సిద్ధాంతమేదీ సమాజంలో అంతరాలను తొలగించలేదని నమ్మి, ఆ వాస్తవాన్ని అనేక మందికి నాయకులకు అందించిన నాయకుడు సుధాకరరెడ్డి అని అన్నారు. కుల, మత, విద్వేషం లేని ఐక్య సామాజిక జీవనం గడపాలని కోరుకున్న నిజమైన దేశభక్తికలిగిన నాయకుడు సురవరం అని అన్నారు. అయన భౌతికంగా దూరమైనా అయన ఆలోచనలు, ఆశయాలు, అయన బాటలో నడుస్తూ వాటిని ముందుకు తీసుకెళ్లడమే కమ్యూనిస్టు కార్యకర్తల కర్తవ్యమని అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, సమైక్యతను, రాజ్యాంగాన్ని కాపాడే పోరాటాలను ఉధృతం చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మరణానంతరం కూడా తన శరీరం, తన జీవితం మొత్తం భారతీయ సమాజానికి అందించిన నాయకుడు సుధాకర్ రెడ్డి అని, నేటితరం యువతరానికి అయన స్ఫూర్తి, ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి అంగ్రభాగాన నిలిచి ముందుకెళుతుందని సాబీర్ పాషా స్పష్టం చేశారు.

# అర్హులైన పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

### భారతీయ జనతా పార్టీ డిమాండ్



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - అర్హులైన గిరిజన సాగుదారుల పోడు భూములకు పట్టాలు, డీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారని పెండింగ్లో ఉన్న దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలని ఆళ్లపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి డిమాండ్ చేసారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని శనివారం ముట్టడించి తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ కు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన అన్ని కుటుంబాలకు రేషన్ కార్డు కవరేజ్ పొడిగించాలని,ఉపాధి హామీ పెండింగ్ వేతన బిల్లులు మంజూరు చేయాలన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులు యూరియాకు తీవ్ర కొరతను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమరం లక్ష్మయ్య,పూనెం వెంకటేష్, రాంబాబు, సతీష్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి..!

### మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నాం రైతన్నల ఆవేదన



అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్) - అశ్వారావుపేట మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం లేకపోవడంతో దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను కొన్ని సంవత్సరాలుగా మోసం చేస్తున్నారని, పత్తి రైతులు ఆవేదన చెందుతున్నారు. మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నామని, ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ ఏడాదిలోనే మండల కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు.ఇంకా రైతులు మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రం లేకపోవడంతో దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

### సిపిఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - సిపిఐపార్టీ,మాజీ పార్లమెంటు సభ్యులు, జాతీయ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని,సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్ అన్నారు. సురవరం మృతికి సంతాపంగా అశ్వాపురం మండలంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్దతగల నేతని తెలిపారు. సిపిఐ పార్టీ మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని చెప్పారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు పిర్యాదు

-నిబంధనలకు విరుద్ధంగా 11 బిల్డింగ్ నిర్మాణాలు?

-చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొల్లి అశోక్ చౌదరి పిర్యాదు





**కల్లూరు ఆగస్ట్23(సూర్య న్యూస్)**

కల్లూరు మున్సిపాలిటీ లో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టారని, పసుమర్తి వెంకటేశ్వరావు నిర్మించిన బహుళ అంతస్తు పై చర్యలు తీసుకోవాలని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు రాష్ట్ర సచివాలయ మాజీ ఉన్నత అధికారి కొల్లి అశోక్ చౌదరి శనివారం ఫిర్యాదు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో వారు వెంటనే స్పందించి పర్సనల్ గా విజిట్ చేసి దానిపై తగిన ఆదేశాలు ఇస్తామని అన్నారు. కల్లూరులో వన్ ప్లస్ టు పర్మిషన్ తీసుకొని వన్ ప్లస్ ఫైవ్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారని, మూడో అంతస్తు ,పెంట్ హౌస్ కు ఎటువంటి పర్మిషన్ లేదని, బిల్డింగ్ నిర్మాణం కంప్లీట్ కాకముందే మున్సిపాలిటీ అధికారులు ట్యాక్స్ ఇచ్చారని ఆరోపించారు.ఈ విషయంపై 11ఆగస్టు 2025న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని వారం రోజులలో పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ విషయంపై కల్లూరు మున్సిపల్ కమిషనర్ ను అడుగుతుంటే ఎటువంటి సమాధానం లేదని,కల్లూరు లో ఇది ఒకటే కాదని ఇంక 11 బిల్డింగ్ నిర్మాణాలు ఉన్నాయని వారు అన్నారని, అయినా వాటిపై ఎటువంటి చర్యలు చేపట్లేదని ఆరోపించారు. బిల్డింగ్ నిర్మాణం నందు ఏదైనా ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు మనుషులు వెళ్ళటానికి అవకాశం లేకుండా బిల్డింగ్ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు ప్రలోభాలకు లోనై అక్రమ కట్టడాల నిర్మాణాలపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## సృజనాత్మక విద్యనభ్యసించడానికే 'నో బ్యాగ్ డే'

-ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్యామలరావు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

బాల్యంలో మెదడుపై ఒత్తిడి తగ్గించి ప్రయోగాత్మకంగా, సృజనాత్మకంగా విద్యనభ్యసించాలన్నది 'నో బ్యాగ్ డే' ప్రధాన లక్ష్యం. ప్రత్యేకమైన ఈ రోజున విద్యార్థులు ఒట్టి చేతులతో బడికి వెళ్లి ఆటపాటలతో గడపాల్సి ఉంటుంది. నెలలో ఒక రోజు (నాల్గవ శనివారం) దీనిని పాటించాలి. దీనిలో భాగంగా దెందుకూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం నో బ్యాక్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పుస్తకాల బ్యాగులు లేకుండానే పాఠశాలలకు హాజరు కాగా విద్యార్థులకు కొత్తదనం ఉండేలా క్విజ్‌లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, వృత్తి విద్య అంశాలపై అవగాహన, క్రీడలు, రాజ్యాంగంపై మౌఖిక ప్రశ్నల పోటీలు లాంటివి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి.శ్యామలరావు మాట్లాడుతూ,పిల్లలపై మానసిక ఒత్తిడిని తగ్గించి మనో వికాసం,సృజనాత్మక విద్యనభ్యసించడానికే ప్రతి నాలుగో శనివారం నో బ్యాగ్ డే కు విద్యాశాఖ శ్రీకారం చుట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జి. సునీత,ఉపాధ్యాయులు బి. నాగరాజు ఉపాధ్యాయుల ఎస్.కె మహమ్మద్ పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

-. ఏదులపురం మున్సిపాలిటీలో గుర్రాలపాడు, వెంకటగిరి, గుడిమల్ల తెల్దారుపల్లి, మద్దులపల్లి పంచాయితీలా పరిధి లలో విద్యుత్ సరఫరా కి అంతరాయం.



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారంఉదయం 10 :00 గం నుండి 13:00 వరకు 33/11 KV గుర్రా లపాడు సబ్ స్టేషన్ లో మయింటెన్స్ కల దు, కావున గుర్రాలపాడు, వెంకటగిరి, గుడి మల్ల తెల్దారు పల్లి, మద్దులపల్లి పంచాయితీలా పరిధి లలో విద్యుత్ సరఫరా కి అంతరా యం ఉంటుంది.కావున గృహ వినియోగదారుల ,ఇండస్ట్రియల్ వినియోగదారులు, వ్యవసాయదారులు గమనించి సహకరించాలని కోరుతున్నాము, విద్యుత్ ఏఈ ప్రభాకర్

## వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ శాఖ అధికారులతో సమావేశం : ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి





**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్**

ఏదులాపురం మున్సిపాలిటీ లో శనివారం మున్సిపాలిటీ మరియు ఖమ్మం రూరల్ మండల పరిధిలో రాబోయే వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ శాఖ అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయనైనది. సమావేశంలో నిమజ్జనం కోసం చేయాల్సిన ఏర్పాట్లు శానిటేషన్, లైట్స్,తాగునీరు, టెంట్లు, గజఈతగాళ్లు మొదలైనవి. మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసినారు. ఈ సమావేశం కమిషనర్ ఆళ్ల. శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అధికారి, తాసిల్దార్ పి.రాంప్రసాద్ ఖమ్మం రూరల్, సిఐ ఖమ్మం రూరల్ ముష్కరాజ్,ట్రాన్స్కో ఏఈ ప్రభాకర్, వైద్య,నీటిపారుదల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. నిమజ్జనం ఆగు వరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయలని సూచించారు.

## గురుకుల పాఠశాలలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ఎంఈఓ దామాల పుల్లయ్య



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

గురుకుల పాఠశాలల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంఈఓ దామాల పుల్లయ్య సూచించారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందాల్సిన వాటి గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గురుకుల పాఠశాలలో జ్వరాలు తీవ్రత ఎక్కువగా ఉందన్న సమస్య తన దృష్టికి వచ్చినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు అస్వస్థతకు లోయైన వెంటనే సిబ్బంది స్పందించి తగు వైద్య సేవలు అందించేలా చూడాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఉత్తమ ఫలితాల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.

## సంకల్ప బలమే విజయాలకు కేంద్రకం



**ఏదులాపురం మున్సిపాలిటీ**

**సూర్య మేజర్ న్యూస్:**

జె.యన్.టి.యు విడుదల చేసిన ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు అద్భుత ఫలితాలను అందించటంతో కళాశాలలో పండుగ వాతావరణం సంతరించుకుంది. కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సంకల్ప బలంతో సకల సౌకర్యాలను కల్పించి విద్యార్థినులను తీర్చిదిద్దుతున్న ఫలితమే ఈ ఫలితాలని జె.యన్.టి.యు పరిధిలోని కళాశాలల్లోనే అత్యుత్తమ ఫలితాలను ప్రియదర్శిని సాధించటం గర్వకారణమన్నారు.ఈ ఫలితాలు మరింత బాధ్యతగా ముందుకు వెళ్ళటానికి ప్రేరణగా ఉన్నాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ మాటాడుతూ అధ్యాపక బృందం కృషి,యాజమాన్యం నిరంతర ప్రేరణ వల్లనే అత్యుత్తమ ఫలితాలను సాధించామన్నారు. అకడమిక్ డైరక్టర్ అట్లూరి. వెంకటరమణ మాట్లాడుతూ విజయం సాధించాలన్న పట్టుదల, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలనే దృక్పథంతో ముందుకు సాగాలనే విషయం విద్యార్థినులకు ఈ ఫలితాలు తెలుపుతున్నాయి. ఫలితాలలో యం.భార్గవి 9.2,ఎ.శ్రీజ 9,యం.సాయి ప్రవీణ 8.85,టి.నందిని 8.65,వి.దక్షిత 8.65,జి.రంజిత 8.65,కె.మైత్రి 8.65,కె.తేజస్విని 8.65 జి.పి.ఎ సాధించారు.8 జి.పి.ఎ సాధించినవారు ముప్పై మంది ఉండటం గమనార్హం.ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐని బలమైన శక్తిగా నిలబెడదాం

– సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్

– బిఆర్ఎస్ నుంచి సిపిఐ లో చేరిన పసుపులేటి వెంకయ్యనాయుడు



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

పెద్ద తండా పరిధిలో సిపిఐ పార్టీ.. పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ పిలుపునిచ్చారు. శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో గల సిపిఐ కార్యాలయంలో అక్కడ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. తొలుత నాయుడుపేట బిఆర్ఎస్ పార్టీకి చెందిన పసుపులేటి వెంకయ్య నాయుడు సిపిఐ పార్టీలో చేరాడు. అతనికి సురేందర్ తో పాటు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఉన్నం రంగారావు పార్టీ జెండాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతాలలో సిపిఐ పార్టీ, నాయకత్వం పట్ల ప్రజలలో మంచి అభిప్రాయం ఉందన్నారు. దీనికి వన్నె తెచ్చేలా ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలన్నారు. తద్వారా ప్రజాబలం తప్పకుండా పార్టీకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట శాఖ కార్యదర్శి రావుల శ్రీను, శాఖ నాయకులు పసుపులేటి లక్ష్మయ్య, పసుపులేటి వెంకన్న నాయుడు , పొన్నెబోయిన అంజిబాబు, పసుపులేటి శ్రీను, 29వ డివిజన్ కార్యదర్శి లగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాగి దొంగల అరెస్టు

-ట్రాన్స్ ఫార్మర్లులో రాగి దొంగిలించి అమ్ముతున్న 6 గురు వ్యక్తులు అరెస్టు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

రఘు నాథ పాలెం మండలం మరియు అర్బన్ పోలీసు స్టేషన్ లో పలు దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఆరు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులురైతుల పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ ని తీసి అమ్ముతున్న ఈ ముఠా సభ్యులువారి వద్ద నుండి 100 కేజీల రాగి, 20, వేల రూపాయలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు.కార్యక్రమంలో రఘు నాథ పాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ఎస్సై నరేష్, ఎసై తేజేశ్వర్ రెడ్డి సిబ్బంది రాజు, సంజీవ్ పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
ఆదివారం 24 ఆగష్టు 2025

# పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ
-బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడిపేలా చర్యలు
-బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు.బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు.బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన, సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన, వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యా లపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా, ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు. బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యాంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం, నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు ఏ. రమాదేవి, డోరిస్, శైలజ, మాధవి, దాస్, వెంకటేశ్వర్లు నగేష్, నాగులు, పుల్లయ్య, పిఈటి ఆదర్ష్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మధిర బిసి,ఎస్టీ హాస్టల్‌ను తనిఖీ చేసిన తహసీల్దార్- రాంబాబు



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించకపోతే చర్యలు ఉంటాయని మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం మధిర పట్టణంలోని బీసీ, ఎస్టి బాలికల హాస్టల్ లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న మెనూను ఆయన స్వయంగా పరిశీలించారు. వంటశాలలో భోజనం, కూరలను విద్యార్థుల రిజిస్టర్లను పరిశీలించి, ఎంతమంది విద్యార్థులకు వండినారు అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలేని సరుకులను వంటకు ఉపయోగించొద్దని నూతన మెనూ ప్రకారమే భోజనం నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను వంట చేసే నిర్వాహకులను ఆయన అడిగి తెలుసుకున్నారు. భోజన సమయంలో విద్యార్థులతో భోజనం చేసి నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా హాస్టల్ గదులు చుట్టూ ఉన్న పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## నో బ్యాగ్ డే సందర్భంగా పలు అంశాల ప్రదర్శన



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
జిల్లారిషత్ ఉన్నత పాఠశాల విఎం బంజర్ నో బ్యాగ్ డే పాటించారు. నెలలో మూడవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎలక్యూషన్(డిబేట్), ఇన్స్పిరేషనల్ వీడియోస్ వివిధ అంశాలను ప్రదర్శించారు. వినాయక చవితికి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కి వ్యతిరేకంగా మట్టి గణపతి ప్రతిమల మోడల్స్ విద్యార్థులచే తయారు చేయించారు. ఆంగ్లంలో స్పెల్ భీ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు ఉత్తమ ప్రతిభకు బహుమతి ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహణ.....

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, -బ్యాగ్ లెస్ డే సందర్భంగా మాక్ పోలింగ్ నిర్వహణ
-మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మోమినాన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేలా మాక్ పోలింగ్ నిర్వహించడాన్ని అదనపు కలెక్టర్ అభినందించారు. ప్రతి నెలా 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ నిర్వహించడం జరుగుతుందని, పిల్లలు పుస్తకాలు లేకుండా పాఠశాలకు వచ్చి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.
అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ భూతాన్ని తరిమికొడదాం

- మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి.
- యువసేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం లో పాల్గొన్న డాక్టర్ మట్టా..





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
నేటి సమాజంలో విచ్చలవిడిగా డ్రెస్ కు, మత్తుకు బానిసలు అవుతున్న యువతకు జీవితంపై ఆసక్తి కలిగే విధంగా యువసేవ సమితి ఏర్పాటు చేసిన డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ తరిమి తరిమి కొట్టాలని యువతకు సందేశాన్ని తెలియజేశారు. వారు మాట్లాడుతూ డ్రగ్స్ కి మత్తు పదార్థాలకు అలవాటు పడి కుటుంబాలు చిన్న భిన్నమైతున్న తరుణంలో, అది ఒక వ్యసనంగా మారి విద్యార్థుల జీవితాలు చెడిపోతున్న దృశ్యాలు మాకల్లారా చూసాం అని ఇలాంటి పరిస్థితిని నిర్మూలించాలని అని నేను ఎన్నిక అయినా వెంటనే సుమారు 10 నెలలపాటు పోలీస్ శాఖను అనుసంధానం చేసుకొని డ్రగ్స్ నిర్మూలించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగింది అని దాని ఫలితమే ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో చాలా వరకు డ్రగ్స్ వాడకం అనేది తగ్గిపోయింది అని అన్నారు. డ్రగ్స్ అనే సాంప్రదాయాన్ని అసలు ఆపాలి అని, అసలు డ్రగ్స్ అనేది ఎక్కడ తయారవుతుంది ఎలా వస్తుంది అనేది నిఘపెట్టి, అది తయారయ్యే ప్లేసు వచ్చే విధానాన్ని తెలుసుకొని అక్కడ హెచ్చరికలు జారీ చేసి వారి మీద శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ దాన్ని నిర్మూలించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి చేస్తున్నాము అని విద్యార్థులు యువకులు కూడా డ్రగ్స్ అనే దానికి దూరంగా ఉండి మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని మీరు ఒక ఉన్నతమైన స్థానంలో ఉంటే ఈ నియోజకవర్గ శాసనసభ్యులుగా మాకు అంతకంటే ఆనందం ఇంకేమీ ఉండదని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం టౌన్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు , చల్లగుల నరసింహ రావు , కమల్ పాషా , సత్తుపల్లి వేంసూరు సబ్ ఇన్స్పెక్టర్లు మరియు యువ సేవ సమితి టీం, నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగోన్నారు.

# ఉత్సవాల నిర్వహణకు సహకారించాలి





**సూర్య ప్రతినిధి, ఖమ్మం**

శాంతి కమిటీ, స్తంభాద్రి గణేష్ ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్...వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని శాంతి సామరస్యాన్ని కాపాడుకుంటూ భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ సూచించారు. ఆగస్టు 27 నుంచి ప్రారంభం కానున్న గణేశ్ నవరాత్రుల ఉత్సవాల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. నగరంలోని సూర్య తేజ ఫంక్షన్ హాల్ లో శాంతి కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో వినాయక నవరాత్రి విగ్రహాల ఏర్పాట్లు. బందోబస్తుపై శనివారం పోలీసు కమిషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో జరుపుకొనే అతి పెద్ద





ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ప్రధానంగా మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, నిబంధనలను మండపం నిర్వాహకులు, కమిటీలు పాటించాలని సూచించారు. గణేష్ మండపంలో 24 గంటల పాటు విధిగా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, అంతే కాకుండా భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు..వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి, పోలీసు, నగరపాలక సంస్థ అగ్ని మాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

# బిటెక్ రెండవసంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**

సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బిటెక్ రెండవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలు నేడు జవహర్ లాల్ నెహ్రూ టెక్నలా జికల్ యూనివర్సిటీ (JNTU)హైదరాబాద్ వారు ప్రకటించిన ఫలితాలలో దీనిలో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి తెలియజే



సారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యా యులు, తల్లీదండ్రులు మరియు విద్యార్థినీ, విద్యార్థుల కృషి అభినంద నీయ మని చెప్పారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైద రాబాద్ పరిధిలో మంచి అకాడ మిక్ ఎక్సలెన్స్ ను సాధించే బహుకొద్ది కళాశాలల్లో సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పాముల. శేఖర్ బాబు మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యా ర్థులను అభినందించారు. అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిప తులు మొదలగువారు విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# గణేష్ మండపాల కోసం తప్పనిసరిగా పరిమిషన్ తీసుకోవాల్సిందే

## - గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులచే మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలో జరగబోవు గణేష్ ఉత్సవా లపై మున్సిపల్ కమిషనర్, పోలీస్, తాసిల్దార్ మరియు విద్యుత్ శాఖల వారు శనివారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగినది.ఇట్టి ఈ సమావేశం నందు అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ వారికి పలు సూచనలు తెలియజేయటం జరిగినది.ఆ సూచనలు మండపల వద్ద విద్యుత్ వినియోగం కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవలెను, మండపంనకు పోలీస్ శాఖ వారి వద్ద రిజిష్టర్ చేసుకొని అనుమతి పొందవలెను,మండపల వద్ద డి. జే సౌండ్ లకు అనుమతి లేదు,మండపల వద్ద మైక్ రాత్రి 10.00 గం. ల వరకు మాత్రమే అనుమతి, గణేష్ ఉత్సవ కమిటీ వారు మండపల వద్ద ఎలాంటి అవా ంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహిం చవలెను,మండపల వద్ద ఉత్సవ కమిటీ వారు వీలైతే సి.సి. కెమెరా లను ఏర్పాటు చేసుకోవలెను అని సూచించినారు,ఉత్సవ కమిటీ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం అగువరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయగలరని సూచించినారు.




# రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక జెవిఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వకులు బ్రహ్మ కుమారి సమాజ సంఘుసేవ ఆధ్వర్యంలో విశ్వ బంధుత్వ దినోత్సవ సంద ర్బంగా మెగా రక్త దాన శిబరంలో పాల్గొని రక్తం దానం వలన ఆపద లో వున్నా వారి ప్రాణాలు కాపా డటం కోసం ఉపయోగ పడుతుంది అని అది ఎంతో మంచి ఆలోచన అని దీన్ని ఏర్పాటు చేసిన బృందంనీ మరియు రక్త దానం చేసిన పలువురునీ అభినందించటం జరిగింది.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాలుగోన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులు విధులకు బహిష్కరణ

**వైరా సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో రిజ ర్వాయర్ ఆనకట్ట సమీపంలోని మిషన్ భగీ రథ పథకం వద్ద కార్మి కుల వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె చేపట్టారు మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలు వేతనాలు చెల్లించాలని హెడ్ వర్క్ వద్ద నీటి సరఫరా బంద్ చేసి మిషన్ భగీరథ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు దీంతో 18 మండలాలకు త్రాగునీటి సరఫరా బంద్ అయింది.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 600 మంది కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో త్రాగునీటి కోసం స్థానిక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు మద్దెల రవి మాట్లాడుతూ ఎల్ అండ్ టి కంపెనీ లో 463 మంది కార్మికులు ఎస్.కె ఎలక్ట్రికల్ కంపెనీ 9 మంది కి 13 నెలలు మిషన్ భగీరథ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు

# జ్ఞాపకార్థం ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





ఎన్టీఆర్ జిల్లా జయంతి గ్రామస్తులు కీర్తిశేషులు ఇప్పల కాశి రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి ఇప్పల వెంకటరమణ, కుమార్తెలు సుధారాణి పద్మజ, మనవడు మనవరాలు అరవింద్ రెడ్డి, తన్విష్ రెడ్డి హాసినిలు శనివారం ఆదరణ సేవా ఫౌండేషన్ నందు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# సంతానం లేని దంపతులకు ఏకైక చిరునామా - "బిలీఫ్ హాస్పిటల్"

**-సౌత్ ఇండియాలో మొదటి ఐవిఎఫ్ మిషన్ టైమ్ లాప్స్ సదుపాయం**

**-రెండు తెలుగు రాష్ట్రాలలో 75% ఐవిఎఫ్ సక్సెస్ రేట్, -నార్మల్ డెలివరీ కి మొదటి ప్రాధాన్యత**

**-హాస్పిటల్‌లో పుట్టిన ప్రతి ఆడపిల్లకు జీవితాంతం ఉచిత కన్సల్టేషన్**





ఖమ్మం (సూర్య బ్యూరో): పేద మధ్యతరగతి వాళ్లకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించడం మా లక్ష్యం డాక్టర్ ఎంబి శృతి మువ్వఖమ్మం వైద్య విభాగం సూర్య:ప్రస్తుత కాలంలో వేగవంతమైన జీవనశైలిలో, ప్రతి దంపతులకూ సంతానం ఒక కీలకమైన అంశం. కానీ సంతాన సమస్యలతో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటూ, దూర ప్రాంతాలకు వెళ్ళి అధిక ఖర్చు చేసినా ఫలితం రాని పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయి.ఇలాంటి సమయంలో ఖమ్మం నగరంలో బిలీఫ్ హాస్పిటల్ ఆశాకిరణంగా నిలుస్తోంది. ఇక్కడ 75% ఐవిఎఫ్ సక్సెస్ రేట్‌తో, అతి తక్కువ ఖర్చులో, సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా నాణ్యమైన, నమ్మకమైన చికిత్స అందిస్తున్నారు.

**డాక్టర్ ఎంబి శృతి మువ్వా**



ఆస్ట్రేలియాలో ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలైజేషన్ పూర్తి చేసి, అత్యాధునిక పరికరాలతో ఇక్కడ చికిత్స అందిస్తున్నారు. అనేక ఐ వి ఎఫ్ సెంటర్లు ప్రారంభమైనా, అధిక సక్సెస్ రేట్‌తో ముందుకు సాగుతున్నది ఒక్క బిలీఫ్ హాస్పిటల్ మాత్రమే అని ఆమె తెలిపారు.ఎన్నో జంటలు ఎక్కడెక్కడో ఎన్నో సంవత్సరాలుగా వైద్యం తీసుకొని అక్కడ సంతానం అందక ,తద్వారా, ఒకే ఐ వి ఎఫ్ పరిష్కారం అని భావించిన జంటలు కూడా ఇక్కడ ముందుగా కౌన్సిలింగ్ తీసుకుని, సాధారణ మందుల ద్వారా సంతానం పొందిన సందర్భాలు అనేకం ఉన్నాయి.



**తక్కువ ఖర్చుతో ఐ వి ఎఫ్ ట్రీట్మెంట్**

ఇన్‌ఫెర్టిలిటీ చికిత్స అంటే ఖరీదైనదే అన్న అభిప్రాయం ఉంది. కానీ పేషెంట్ స్థితిగతులను బట్టి సరైన విధానంలో చికిత్స అందిస్తున్నారు. ?80,000 రూపా యలతో కూడా ఐవిఎఫ్ ట్రీట్మెంట్ విజయవంతంగా చేశారు.

**నార్మల్ డెలివరీకి ప్రాధాన్యత**

ప్రస్తుతం డెలివరీ అంటే సిజేరియన్ అనిపించే పరిస్థితి ఉంది. కానీ బిలీఫ్ హాస్పిటల్లో మాత్రం నార్మల్ డెలివరీకి ప్రథమ ప్రాధాన్యత ఇస్తారు.

**భవిష్యత్ తల్లుల కోసం ఒక ఆశ్రయ స్థానం!**

బిలీఫ్ హాస్పిటల్ ద్వారా వందల కుటుంబాల్లో నవ్వులు" వెల్లువెత్తుతున్నాయిఈ విజయం వెనుక ఉన్నది ఓ జట్టు శ్రమ, ఓ డాక్టర్ దృఢనిశ్చయం, ఓ కుటుంబం ఆశ.

**ఆడపిల్లల కోసం జీవితాంతం ఉచిత కన్సల్టేషన్**

ఆడపిల్ల పుట్టిందంటే ఆందోళన చెందే పరిస్థితి ఇంకా ఉంది. అలాంటి భావన తొలగించేందుకు, హాస్పిటల్‌లో పుట్టిన ప్రతి ఆడపిల్లకు జీవితాంతం ఉచిత కన్సల్టేషన్ అందిస్తున్నారు.

**నిరుపేదలకు లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ అండ**

మేడంపూడి రమాజ్యోతి ఆధ్వర్యంలో నడుస్తున్న లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, బిలీఫ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. దీంతో వారికీ నాణ్యమైన చికిత్స భారంలేకుండా అందుబాటులోకి వస్తోంది.



# ఇచ్చిన హామీలను అమలు చేయాలి....

**-బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు.శనివారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జబ్బూరు రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు హాజరై ప్రధాన సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, ర్యాలీతో తహశీల్దార్ జి పుల్లారావు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను మరిచిపోయిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత గ్రామాల్లో పారిశుధ్యం లోపించిందని, వీధిలైట్లు వెలగట్లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందని ద్రాక్షగా మారిందని, వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న గ్రామాల్లో బ్లీచింగ్ చల్లకా సంవత్సరాలు గడుస్తున్నాయని, అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అర్హులు రేషన్ కార్డుకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ గాని అప్లై చేస్తే విచారణ చేపట్టి వెంటనే మంజూరు చేస్తానని, వినతి పత్రంలో పేర్కొన్న సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్, భోగి కృష్ణ, బాల వెంకటరెడ్డి, మండల నాయకులు నాగళ్ళ నరసింహ, మొగిలి రామకృష్ణ, నల్లమోతు రఘు, రాచకొండ వెంకటేశ్వరరావు, ఓగ్గు నాగేశ్వరరావు, బత్తుల వెంకట్రావు, బన్నె శ్రీనివాసరావు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన గురుకులంలోని విద్యార్థులకు 'సక్సెస్' పై మోటివేట్



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ చైతన్య ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు సక్సెస్ పై ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు కోసం కొత్త ఆలోచన చేస్తూ స్ఫూర్తిదాయక జ్ఞానం అందించాలనే లక్ష్యంతో ఇన్స్పైర్, ఇగ్నైట్, కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఏర్పాటు చేశారని, హైదరాబాదు నుండి వచ్చిన మోటివేషన్ స్పీకర్లు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేలా స్ఫూర్తి కరమైన ప్రసంగాలను అందిస్తున్నార న్నారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. గురుకులాల ప్రాముఖ్యత, తల్లిదండ్రులు గురువు లను గౌరవించాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ తెలిపారు. మోటివేషన్ స్పీకర్లు సంపత్, సుధాకర్, నవీన్ లు లెర్నింగ్ లైఫ్/ ఎర్నింగ్ లైఫ్ గురించి ప్రేరణ ఇచ్చారు వివేకానంద కర్మ సిద్ధాంతాల గురించి వివరించారు. వ్యతిరేక ఆలోచనలు, సిగ్గు, భయాన్ని వదిలివేసినప్పుడే సక్సెస్ పొందవచ్చని మోటివేట్ చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# చంద్రుగొండలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయండి

**- జిల్లా కలెక్టర్ ను కలిసి కోరిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్**

**- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్**



**చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్)-** చంద్రుగొండ మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మండల యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిన్న శెట్టి మహేష్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ చంద్రుగొండ మండల కేంద్రంలో గ్రంథాలయానికి అనువైన స్థలం అందుబాటులో ఉన్నదని. ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి గ్రంథాలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. మండల కేంద్రంలో గ్రంథాలయం లేకపోవడంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, గ్రూప్ వన్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రంథాలయం కోసం కొత్తగూడెం సత్తుపల్లి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని, విద్యార్థులు నిరుద్యోగులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తప్పకుండా గ్రంథాలయ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కుక్కముడి లక్ష్మీనారాయణ, భూక్యా నరేష్, సయ్యద్ మజీద్, దారావత్ శివ, అనిరుద్, బడుగు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాగప్రవీణకు 'బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు'

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



22 ఆగస్టున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఇడిపిస్తూ ఎక్స్పో2025 వారు మమత రోడ్ నందు గల శ్రీచైతన్య సీ. బీ. ఎస్. సి. ప్రిన్సిపాల్ నాగప్రవీణను ఎంపిక చేయడం జరిగింది. శ్రీచైతన్య విద్యాసం స్థలలో గత 10 సంవత్సరాలుగా అడ్మినిస్ట్రేషన్ లోనే పనిచేయడం వలనే ఈ అవార్డ్ కి ఎంపికవ్వడం జరిగిందని, శ్రీచైతన్య యాజమాన్యానికి సదా రుణపడి ఉంటానని తెలపడం జరిగింది. తెలంగాణ శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో సిబ్బంది ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేస్తారని ప్రిన్సిపాల్ శ్రీమతి నాగప్రవీ ణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీ. ఎల్. యన్. శర్మ, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, డీన్స్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, ఇల్లు మంజూరు చేయాలి

## -తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన భాజపా



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలని పెనుబల్లి మండల బిజెపి పార్టీ డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో భాజపా నాయకులు తహసీల్దార్ నారాయణ మూర్తికి వినతి పత్రం అందజేశారు. పెనుబల్లి మండలం లో అర్హులైన ప్రతి ఒక్క రీకి ఇండ్లు ఇవ్వాలని రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ శుభ్రం చేయాలని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాము, గాయం నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కొనకళ్ళ వెంకటస్వామి, మండల కార్యదర్శులు వంగల సత్యనారాయణ రెడ్డి, కోట సుధాకర్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాల మంగేశ్వరరావు, ఎస్సీ మోర్చా పేర్ల మహేష్, మహిళా మోర్చా భూక్య తిరుపతమ్మ, యువ మోర్చా కాటిన శివకృష్ణ, చెన్ను మోహన్ రావు, చావల బాబు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నానో యూరియా ఉపయోగంపై రైతులకు అవగాహన.

## -కూసుమంచి ఏవో వాణి..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

నానో యూరియాతో మెరుగైన పంట ఉత్పాదకత లభిస్తుందని కూసుమంచి మండల వ్యవసాయశాఖ అధికారిణి రామడుగు అన్నారు. శనివారం మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రైతులకు నానో యూరియాపై ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో రైతులతో మాట్లాడుతూ 500 మిల్లీల నానో యూరియా ఒక బస్తా యూరియాతో సమానమని, సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాతో ఖర్చు తక్కువ అవుతుందని, నేరుగా ఆకుల పైన పిచికారి చేయడం వల్ల నత్రజని వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని, పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. వాతావరణ నీటి కాలుష్యం మరియు భూమి కాలుష్యాన్ని కూడా నానో యూరియా వాడడం వల్ల తగ్గించవచ్చని సూచించారు. అనంతరం కేశవపురం గ్రామంలోని లక్ష్మీ నారాయణ అనే రైతు వరి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ వారి సూచన మేరకు నానో యూరియా మరియు నానో డిఏపి కలిపి పిచికారి చేయగా వారి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. సాంప్రదాయ యూరియాతో పోల్చినా నానో యూరియా చాలా సమర్థవంతంగా పనిచేస్తుందని, దీంతో మెరుగైన పంట ఉత్పాదకత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య ,ప్రియాంక మరియు రైతుల పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలి

**- ప్రభుత్వం జానపద కళాకారుల కోసం జానపద అకాడమీ ఏర్పాటుచేయాలి**

**- తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి,- ఖమ్మంలో ఘనంగా జానపద దినోత్సవ వేడుకలు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలని, జానపద కళాకారుల కోసం ప్రత్యేక జానపద అకాడమీని ఏర్పాటుచేయాలని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవనంలో శనివారం జానపద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జానపద కళాకారులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలూరి రాము అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హుస్సేన్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడుతూ.. జానపద కళాకారులకు ప్రభుత్వం తక్షణమే జానపద అకాడమీ ఏర్పాటుచేసి అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలని కోరారు. 1848 సంవత్సరంలో మిలియన్ థామస్ ఫోక్ లిటరేచర్ అనే పదాన్ని కనుగొని జానపద దినోత్సవంగా ప్రకటించారు. ఆగస్టు 22ను ప్రపంచ జానపద దినోత్సవంగా ప్రకటించి అన్ని జిల్లాలలో జానపద జాతరను నిర్వహించాలని ప్రభుత్వానికి విన్నవించారు. కాంగ్రెస్ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు వంగపండు పుల్లారావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు నంద్యాల నాగేశ్వరరావు, కొచ్చర్ల గురవయ్య, కర్ష పుల్లయ్య, అద్దంకి నరసింహారావు, బొడ్డు నాగేశ్వరావు, పెద్దపాక విజయ్, దప్పు శ్రీకాంత్, డోలక్ నరేష్, ఉపేందర్, వంశీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ మేడమ్...!

## -విద్యార్థులతో కలిసి సైకిలింగ్





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సైకిల్ తోక్కటం వలన కలిగే ప్రయోజనాలను వివరించేందుకు విద్యార్థులతో పాటు..సైకిల్ తొక్కిన వ్యాయమ ఉపాధ్యాయురాలు.. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థినులకు రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా సైకిల్ అందించారు.వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని...ఆ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు కె. అన్నపూర్ణ విద్యార్థినులకు అవగాహాన కల్పించేందుకు వారితో పాటే సైకిల్ తొక్కారు.బోదులబండ నుంచి నేలకొండపల్లి వరకు సైకిల్ తొక్కుతూ విద్యార్థినులకు అవగాహాన కల్పించారు.టీచర్ విద్యార్థినులతో పాటు సైకిల్ పై నేలకొండపల్లి కి చేరుకున్న వ్యాయామ ఉపాధ్యాయురాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థినులకు సైకిల్ అందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.

# నగేష్ కుటుంబాన్ని పరామర్శించిన మంజుల



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

తన కుమారుడు పగడాల మనోజ్ కుమార్ గురువారం ఆకస్మికంగా మృతి చెందడంతో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ సతీమణి మంజుల తండ్రి పగడాల నగేష్ ని ఓదార్చారు. మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన పగడాల నగేష్ వనజాక్షి దంపతుల కు ఇద్దరు కుమారులు వారిలో పెద్ద కుమారుడు పగడాల మనోజ్ కుమార్ బీటెక్ పూర్తి చేసి హైదరాబాదులోనే ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు ఈ నేపథ్యంలోనే తన వ్యక్తిగత కారణాలతో ఆకస్మికంగా గురువారం ఉదయం హైదరాబాదులో మృతి చెందిన విషయం విధాతమే. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు బానోత్ మంజుల శనివారం చిన్నగోపతి గ్రామ%శీ% లోని నగేష్ ఇంటి వద్దకు వచ్చి తన కుమారుడు మనోజ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం మృతిక గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పుట్టిన వాడు గిట్టక తప్పదని అలాంటిది చిన్నతనంలో మనోజ్ కుమార్ తొందరపాటు నిర్ణయంతో భవిష్యత్తును ఆగం చేసుకోవడం చనిపోవడం చాలా బాధాకరమని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని తమ్ముడు మహేందర్ ధోని భవిష్యత్తు కోసంమైన తల్లిదండ్రులు ధైర్యం ఉండాలని ఆమె కోరారు. మనోజ్ కుమార్ కి నివాళులర్పించిన వారిలో మండల నాయకులు కిలారు కిరణ్ కుమార్,పాములు వెంకటేశ్వర్లు, పొట్లపల్లిజీడయ,కోవిన్ని గోపాలరావు, ప్రసాద్, మీటు,శంకర్రావు, జైపాల్, కందిబండ రామారావు, హనుమంతు, దత్తం, కిషోర్ ఉన్నారు.

# పాఠశాలల్లో ఉత్సాహంగా 'నో బ్యాగ్ డే..'





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

విద్యార్థుల్లో అంతర్గతంగా దాగిఉన్న సృజనాత్మకతను బయటికి తీసుకు రావడానికి, వారిలో నూతన ఆవిష్కరణలకు ఆలోచన రేకెత్తించడానికి మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించడం జరిగిందని ఎంఈవో బీవీ రామాచారి తెలిపారు. విద్యార్థులపై బడి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం గత విద్యాసంవత్సరం నుంచి ప్రతినెల నాలుగో శనివారం 'నో బ్యాగ్ డే' అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలను ఉపాధ్యాయుల సారథ్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమాలను మండల విద్యాశాఖాధికారి రామాచారి నేలపట్ల, కంసలితండా, లోక్యాతండ, పాలేరు ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థులు చేపట్టిన మట్టి వినాయకుల తయారీ, బొమ్మలు గీయడం, కథలు చెప్పడం, పొడుపు కథలు, తదితర సృజనాత్మక కార్యక్రమాలను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవోతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**-యూరియా కోరత రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతే ప్రధాన కారణం**

**-బీజేపీ ధర్నా లో పార్టీ ఇంచార్జీ మార్తి వీరభద్ర ప్రసాద్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని బీజేపీ ఇంచార్జీ మార్తి వీరభద్రప్రసాద్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ...బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. తహాశీల్దార్,ఎంపీడీఓ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు.వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వలన యూరియా కోరత ఏర్పడిందని అన్నారు. గ్రామాలలో డెంగీ జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు.నిధులు లేక పాలన అస్తవ్యస్తంగా మారిందని అన్నారు.

అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఓటుతో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞాన రత్నం ప్రధాన



కార్యదర్శిలు మల్లెబోయిన గోవిందరావు, రామకృష్ణ, శివయ్య, మోహినిద్దీన్, కందరబోయిన వెంకటరమణ ,షర్ఫుద్దీన్, దివాకర్,మన్నె రాధాకృష్ణ, కొండ హర్ష,గోపి,భూలక్ష్మి, సాయి,ప్రవీణ్,వెంకటేశ్వర్లు వీరబాబు,వెంకటేష్ ,శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సోసైటీ సంఘం సభ్యుల సంక్షేమమే లక్ష్యం

**-సోసైటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం సభ్యుల సంక్షేమమే లక్ష్యమని, వారికి కమిటి అండగా నిలుస్తుందని సోసైటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాధారం మత్స్య సోసైటీ సభ్యుడు అనారోగ్యం కు గురైన రాయగూడెం కు చెందిన సోసైటీ డైరెక్టర్ వెన్నబోయిన జనార్ధన్ ను శనివారం పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.రూ.20 వేల ఆర్థిక సహాయం ను అందించారు.

అదే విధంగా అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన సభ్యుడు నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి...నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం ను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సోసైటీ లో సభ్యులను బలోపేతం చేయటమే కాకుండా



వారి కి అండగా నిలుస్తుందని అన్నారు.సభ్యుల సంక్షేమం కోసం పాలకవర్గం కృషి చేస్తు ందని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు దీరావత్ రాధాకృష్ణమూర్తి,కార్యదర్శి పృధ్వి,డైరెక్టర్ బలరాం, శేషయ్య, వెంకటరమణ, గ్రామ పెద్దలు రోశయ్య,నాగయ్య,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కట్టకోసం తిప్పలు తప్పట్లేదు

**-సింగరేణి(కారేపల్లి) కేంద్రంలో రోడ్డెక్కిన రైతులు**






**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 23) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండలాల వ్యాప్తంగా గ్రామాల వారిగా యూరియా కట్ట కోసం రైతుకు తిప్పలు తప్పటం లేదు.రెండు రోజులుగా యూరియా కోసం ఎదురుచూస్తున్నా రాక పోవటంతో రైతుకు కోపం కట్టలు తెంచుకుంది. తమకు యూరియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కారేపల్లిలో రైతులు శనివారం రోడెక్కారు. కొమరం భీం సెంటర్లో రోడ్డుపై రైతులు భైటాయించి అందోళనకు దిగారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని, వెంటనే అధికారులు స్పంధించి కారేపల్లి సోసైటీకి యూరియా రప్పించాలని డిమాండ్ చేశారు. రైతులు అందోళన చేస్తున్నవిషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర యూరియా కొరత లేకుండా చూడాలాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై బైరు గోపీ రైతులతో మాట్లాడి వారిని సముదాయించారు. అందోళన వద్దకు మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్కుమార్ చేరుకోని రైతులతో మాట్లాడారు. యూరియా కోసం ఉన్నతాధికారులతో మాట్లాడారు. 15 టన్నుల యూరియా ఆదివారం కారేపల్లి సోసైటీకి రప్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏవో రైతులకు తెలిపారు. దానిని ఆదివారమే పంపిణి చేపట్టుతామని రైతులకు ఏవో హామీ ఇవ్వటంతో వారు శాంతించారు.

# మోడల్ పాఠశాల,గాంధీనగరం ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లను తనిఖీ చేసిన ఏఈ,ఎంపీ ఓ

**-ఏకలవ్య స్కూల్ ను హాస్టల్ ను ఆకస్మికతనికి చేసిన అగ్రికల్చర్ ఏవో అధికారులు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి ఆగష్టు 23) సింగరేణి మండలం ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టలను తనిఖీ నిర్వహించిన మండల ఆర్డబ్ల్యూస్ ఏఈ నరేందర్రావు,ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులకు సరఫరా చేస్తున్న భోజన వసతిని, వంట రూము,స్టాక్ రూములను పరిశీలించారు.ఏకలవ్య మోడల్ గురుకులంను వ్యవసాయాధికారి బట్టు అశోక్,ఏఈవో నరేష్ లు సందర్శించి తనిఖీలు చేశారు. విద్యార్థుల ఇబ్బందులు,మెనూ అమలు తెలుసుకున్నారు. విద్యారులతో కలిసి బోజనం చేశారు.పరిశు భ్రతపై ప్రిన్సిపాల్ కు సూచనలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ,విద్యార్థులకు ప్రభుత్వం ఆదేశానుసారం వేడి వేడి అన్నం వడ్డించాలని,మెనూ క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు.సంబంధిత కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# క్షేంద్ర,రాష్ట్ర పాలకులకు పట్టని రైతు ఘోస

**-కొరత లేదంటూనే సరఫరా చేయని యూరియా..సీపీఐ(ఎం)**

**-మాజీ సర్పంచ్ కరపటి రాములు వర్ధంతి**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 23)తెలంగాణ రాష్ట్రానికి యూరియా సరఫరాలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ వివక్షతను చూపిస్తుంది .ముందుచూపులేని రాష్ట్ర ప్రభుత్వ చేతలతో రైతులు ఘోస పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు విమర్శించారు.శనివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో మాజీ సర్పంచ్ అమరజీని కరపటి రాములు12 వ వర్ధంతి నిర్వహించారు.పార్టీ పతాకాన్ని కరపటి సీతారాములు అవిష్కరించారు.ఈసందర్బంగా దారావత్ వినోద్ అధ్యక్షతన జరిగిన సభలో బంతు రాంబాబు మాట్లాడుతూ యూరియా కొరత కు బాధ్యులు మీరంటే మీరని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఆరోపించుకుంటూ రైతులను పట్టించుకోవటం లేదన్నారు.రైతులు చేలు పనులు పక్కన పెట్టి యూరియా కోసం తెల్లవార్లు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా సరఫరాపై రైతులకు సరైన సమాచారం ఇవ్వక పోవటంతో రైతులలో అసహానం పెరిగి స్వచ్చంధంగా రోడ్డెక్కుతున్నారన్నారు.

మోడీ ప్రభుత్వం అమెరికా నుంచి దిగుమతి అయ్యే పత్తిపై 11శాతం పన్నులు ఎత్తివేసి దేశంలోని పత్తి రైతుల తీవ్రంగా నష్టపోనున్నారన్నారు. బీజేపీ,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల లబ్ధికోసం హామీలు ఇచ్చి వాటిని అమలుకు ఎలాంటి కార్యాచరణ కు దిగక పోవటంతో ప్రజలను మోసం చేయటమేనన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అమరుల్కైన కరపటి రాములు వంటి త్యాగధనుల స్ఫూర్తిపోరాటాలకు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు.కరపటి రాములు కుటుంబం పార్టీ బలమైన శక్తి ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు సురభాక ధనమ్మ, వల్లెబోయిన కొండలరావు, యనమనగండ్ల రవిబాబు,సురభాక సర్వయ్య,మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి,నాయకులు కరపటి లక్ష్మయ్య, మన్నెం బ్రహ్మయ్య, ధరావత్ రవికుమార్, బచ్చల వెంకన్న,బచ్చల బుజ్జమ్మ, ధరావత్ సరిత,అంగడి వెంకన్న, ధరావత్ లాలు,ఈసం వీరస్వామి,భూక్య శ్రీను,వెంకటేష్,మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదారం డోలమైట్ మైన్స్ రైల్వే కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు..

**-రైల్వే పనులకు 10 రోజులు మాత్రమే..**
**-మిగతా 20 రోజులు ఖాళీ..**
**-ప్రైవేట్ కాంట్రాక్టర్ ను అడిగితే మాకేం సంబంధం లేదు కేంద్ర ప్రభుత్వాన్ని అడగండి..**
**-మాదారం రైల్వే డోలమైట్ మైన్స్ కార్మికులను రోడ్డును పడేస్తున్న కేంద్ర ప్రభుత్వం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 23) సింగరేణి మండలం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని మాదారం గ్రామంలో విశాఖపట్నం డోలమైట్ మైన్స్ రైల్వే లైను పని చేసే కార్మికులకు గత రెండు నెలల నుండి పనిలేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వారికి వెంటనే పని కల్పించాలని (టి యు సి ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య అధికారులను కోరారు. ఈరోజు సివిల్ ఇంజనీరు ప్రవీణ్ ని యూనియన్ ప్రతినిధి బృందం కలవడం జరిగింది.ఈ సందర్భంగా జి.రామయ్య మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు గత 30 సంవత్సరాలుగా ఈ 12 కుటుంబాలు ఈ సంస్థ పై ఆధారపడి పనిచేస్తున్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం కోసం లాభాలు నడుస్తున్న పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడం పూనుకోవటం వల్ల ఈ 12 కుటుంబాలు రోడ్లపై పడబోతున్నాయని వారు ఆరోపించారు.వారికి గతంలో చేసుకున్న ఒప్పంద ముసి రెండు నెలలు దాటిన పని కల్పించకుండ కాలయాపన చేస్తున్నారని వారికి వెంటనే పని కల్పించాలని వారు కోరారు.మాదారం రైల్వే కార్మికులకు గతంలో ప్రతినెల 26 మాస్టర్లు పని కల్పించారు. ఇప్పుడు సంస్థ నష్టాల్లో ఉందని దాదాపు మూడు సంవత్సరాల నుంచి10, 15,మాస్టర్ లతో మాత్రమే సరిపుచ్చుకొని పనిచేస్తున్నారు.కంపెనీ లాభాలతో కాంట్రాక్ట్ కార్మికులు పుట్టగొడుతున్నారని వారు ఆరోపించారు అదే కాదు రైల్వే సైడ్ వారు ఈ ట్రాక్ మీద రెండు గ్యాంగులుగా ఉండాల్సిన స్థానంలో ఉండాలని అధికారుల దృష్టికి తెచ్చిన వారు కనీసం పట్టించుకోకుండా కాంట్రాక్ట్ కార్మికులను రోడ్లపాలు చేస్తున్నారు ఇప్పటికే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న 6000 మంది కాంట్రాక్ట్ కార్మికుల తొలగించారు దీనిపై కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే కంపెనీ యాజమాన్యం ఎటువంటి చర్చలు జరపకుండా మొండిగా వ్యవహరిస్తుందని తెలిపారు.దీనిలో భాగంగానే మాదారం స్టీల్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికుల తొలగించాలని గత రెండు సంవత్సరాల




నుంచి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి వీటిని వెంటనే విరమించుకోవాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) డిమాండ్ చేస్తుంది. అనేకమందికి ఉపాధి కల్పించిన మాదారం స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ విధానవల్ల అదాని, అంబానీలకు, అప్పజెప్పడం కోసం మోడీ ప్రభుత్వం ముద్దుగా లాభాలు రావట్లేదని ప్రైవేటీకరణ జపం చేస్తున్నాడు, దీనివలన నిరుపేద కార్మికులు రోడ్ల పాలు అవుతున్నారు కావున అధికారులు ప్రైవేటు కర్ణ వెంటనే నిలుపుదల చేయాలని కోరుతున్నాం లేనియెడల కార్మిక వర్గం ఐక్యత పోరాడుతుందని తెలియజేస్తున్నాం. ఫ్యాక్టరీలలో సంఘాలు లేకుండా చేసే ప్రయత్నాలను కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని తమ హక్కులను కాపాడుకోవాలని కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాం,ఈ కార్యక్రమాల్లో( టియుసిఐ) మాదారం స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ కైరుద్దీన్,బాదావత్ వీరు,రవికుమార్, ఇబ్రహీం,హుస్సేన్, ఈరన్న,లక్ష్మీనారాయణ, కళావతి,ప్రసాద్,షేక్ మీరా,వీరన్న తదితరులు పాల్గొన్నారు.....

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి..!

**-గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి**
**-కారేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరెడ్డి,**
**-సబ్ ఇన్స్పెక్టర్. బి సాయి యికుమార్.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించాలని కారేపల్లి సిఐబి తిరుపతి రెడ్డి అన్నారు. కామేపల్లి పీఎస్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలు ఏర్పాటుకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని అన్నారు. ప్రజా రవాణా కి ఎమర్జెన్సీ వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. స్థలం ఏర్పాటు కోసం సంబంధిత శాఖ వారితో అనుమతులు తీసుకోవాలని అన్నారు. నిర్వాహకుల ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేసుకోవాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు రాత్రి 10: గంటల వరకు మాత్రమే స్పీకర్ ఉపయోగించుకోవాలని అన్నారు. శోభయాత్ర సమయాల్లో డీజే లను ఉపయోగించ రాదని అన్నారు. మద్యం సేవించడం అసభ్యకరమైన నృత్యాలు, పేకాట పూర్తిగా నిషేధించ డమైందని అన్నారు. పోలీస్ అధికారులు వచ్చినప్పుడు పాయింట్ పుస్తకం విధిగా సంతకం చేయించుకోవాలని అన్నారు. సోషల్ మీడి యాలో వచ్చే వదంతులు నమ్మవద్దని ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారులను లేదా, 100 నంబర్ ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్. ఏఎస్ఐ.... స్టేషన్ సిబ్బంది. అన్ని మతాల గురువులు. యువకులు పాల్గొన్నారు.

# సురవరం చిత్రపటానికి నివాళి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**




సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎం పీ సూరవరం సుధాకర్ రెడ్డి మృతికి ఖమ్మం రూరల్ మండలం సిపి ఐ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఈ మేరకు వరంగల్ క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన చిత్రపటానికి సిపిఐ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి విప్లవ జోహార్లు రెడ్ సెల్యూట్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్య్ర కమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, బట్ట బాబు, బండి రామ్ సంఎ౯ం, మునేష్, మహేష్, రావుల శ్రీను పసుపులేటి లక్ష్మయ్య పసుపులేటి వెంకన్న ,పొన్నెబోయిన అంజి, కొమరబత్తిని ఉపేందర్, యాదాద్రి, బుర్లె రాము, రాజబెల్లి, కొమరబత్తిని ఉపేందర్, వెంపటి రాము, మేళ్లచెరువు రవి ,పొన్నగంటి రామకృష్ణ ,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఘనపరపు ఉపేందర్, మిరియాల నరుణ్ తేజ్ పాల్గొన్నారు.

# భారతీయ అంతరిక్ష స్టేషన్ (BAS) వర్కింగ్ నమూన

## - కే పి ఆర్ లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి లో కే పి ఆర్ గౌతమ్ పాఠశాల నందు శనివారం విద్యార్థులకు అంతరిక్ష స్వరూపం ,శాటిలైట్ విధానం ,,స్పేస్ స్టేషన్ నమూనా మొదలగు అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ..భారత్ నిర్మిస్తున్నటు వంటి భారతీయ అంతరిక్ష స్టేషన్ బి.ఏ.ఎస్ వర్కింగ్ నమూనా ను పాఠశాల 9 వ తరగతి విద్యార్థి భూక్య హనీష్ కుమార్ ప్రాజెక్ట్ రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో అంతరిక్షంలో పరిశోధనలు చేస్తున్నటు వంటి స్పేస్ స్టేషన్ నమూనా ఏర్పాటు చేసి విద్యార్థులకు దానిపైన అవగాహన కల్పించాడు.. తనకు చిన్నతనం నుంచి అంతరిక్ష విషయాల పైన ఎంతో ఆసక్తి ఉండడం వలన దీనిపైన పరిశోధనలు మొదలు పెట్టానని తద్వారానే ఈ ప్రాజెక్టుని రూపొందించినట్లు హనీష్ తెలిపాడు. ..ప్రస్తుతం భారతదేశం తన సొంత స్పేస్ స్టేషన్ అంతరిక్షంలో నెలకొల్పడానికి అన్ని సన్నాహాలు చేస్తుందని2028 వ సంవత్సరం కల్లా భారత్ కు అంతరిక్షంలో సొంత స్టేషన్ ఏర్పాటు జరగబోతుందని తద్వారా భారతదేశం తన సొంత శక్తితో అంతరిక్షంలో జరుగుతున్నటు వంటి మార్పులు ,రహస్యాలు అదేవిధంగా , శాటిలైట్ వ్యవస్థ భూగ్రహాని కి ఏ రకంగా అనుసంధానం చేపడుతుంది దానివల్ల మానవాళికి మరిన్ని ప్రయోజనాలు ఎలా చేకూర్చాలి అనే అంశాలపై సుదీర్ఘమైనటు వంటి చర్చను విద్యార్థుల ముందు ఉంచాడు.ఈ మనవాళ్ళకి సైన్స్ అండ్ టెక్నాలజీ రాబోయే రోజుల్లో అత్యంత ముఖ్యమైన అంశంగా ఉండబోతుంది కాబట్టి విద్యార్థులు దానిపైన ఎక్కువ ఆలోచన చేయవలసిన అవసరం ఉంది అని తెలిపాడు. ఈ నమూనా తయారు చేయడానికి తనకి సుమారు రెండు నెలల సమయం పట్టిందని తక్కువ ఖర్చుతో మనం వాడి పారేసినటు వంటి వస్తువులతో ఈ నమూనాన్ని తయారు చేసినట్లు తెలిపాడు. భవిష్యత్తులో తను ఇస్రోకి సేవలు అందించాలని ఆశ పడుతున్నట్లు దానికి అనుగుణంగా కావలసిన సమాచారాన్ని ,విషయాన్ని ,అర్హతను పెంచుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ప్రారంభించి ఇటువంటి విద్యార్థి పాఠశాలలో ఉండడం మాకు ఎంతో గర్వకారణం అని భవిష్యత్తులో భారత శాటిలైట్ అంతరిక్ష పరిశోధన సంస్థల్లోకి హనిష్ కుమార్ ఎదగాలని ఆకాంక్షించారు ..దీని వెనక హనీష్ తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పదని ఆర్థికంగా స్థితి వంతులు కాకపోయినా కుమారుణ్ణి తనకు నచ్చిన రంగంలో ప్రోత్సహించడానికి స్తోమత కి మించి ఖర్చు పెడుతున్నట్లు,, భవిష్యత్తులో ఈ దేశానికి సేవ చేస్తే చాలా సంతోషిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ అధ్యాపకులు, ఆధ్యాపకేతరలు, సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శీలపురెడ్డి వితరణ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నారాయణపురం గ్రామ వాస్తవ్యులు శీలపు రెడ్డి హరిక్రిష్ణ రెడ్డి గారు రూ.33,333/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆలయ నిర్మాణంలో మరింత సహకరిస్తానని హరికృష్ణ రెడ్డి గారు తెలపడంతో కమిటీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ట ఆంజనేయ స్వామి నిర్వాహకులు మల్లూరు అంకామ రాజు, పాకలపాటి శ్రీను, కమిటీ నిర్వాహకులు మేక చెన్నారెడ్డి, చల్లా రవీంద్ర రెడ్డి, పెద్దిరెడ్డి పురుషోత్తం, పెంద్ర వెంకటేశ్వర రావు, బోగ శ్రీనివాస్ రెడ్డి, చిలుకూరి ప్రసాద్ రెడ్డి, సుంకర వాసు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా రైతు మృతి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండలంలోని పాలేరు గ్రామంలో రైతు యడవల్లి వీరభద్రారెడ్డి(52) శనివారం అనుమానాస్పందంగా మృతిచెందినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. వివరాలు..పాలేరు గ్రామానికి చెందిన యడవల్లి వీరభద్రారెడ్డి శనివారం ఉదయం 8గంటల సమయంలో తన పొలంవద్ద మోటారు ఆన్ చేయడానికి వెళ్లి, ఎంతకీ ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా బావిలోని ఫుట్ బాల్ దగ్గర విగతజీవిగా ఉన్నాడని పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలాన్ని సందర్శించి, పోస్టుమార్టం నిమిత్తం దేహాన్ని ఆసుపత్రికి తరలించామని తెలిపారు. వీరభద్రారెడ్డి కుమారుడు యడవల్లి నిఖిల్ రెడ్డి తన తండ్రి విద్యుత్ షాక్ వల్లగాని, పాముకాటు వల్లగాని, మరే ఇతర కారణంతోనే చనిపోయి ఉంటాడో అని సమగ్రంగా దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## నేల కొరిగిన కమ్యూనిస్టు శిఖరం

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



సి పి ఐ పార్టీ సీనియర్ అగ్ర నేత రెండు సార్లు ఎమ్ పి గా గెలిచిన కమ్యూనిస్టు యోధుడు తుదిశ్వాస విడిచాడు. ప్రజలే తన ప్రాణంగా, ఎర్రజెండే ఆయువుగా, పార్లమెంట్ ను గడ గడ లాడించిన అత్యుత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్, జిల్లా నాయకులు శెట్టి రంగారావు, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్, మాజీ ఎమ్ పి పి పగడాల మంజుల, తెలంగాణ ఉద్యమ కారుల జిల్లా నాయకులు పసుపులేటి నాసరయ్య ,కార్పరేటర్ రాపర్తి శరత్ నగర కాంగ్రెస్ నాయకులు మదూరి పూర్ణచంద్రరావు, సముద్రాల శ్రీనివాసరావు, చౌడం నరసింహారావు , జివివిఎల్ నరసింహారావు మరియు సి హెచ్ విప్లవ్ కుమార్ తదితరులు వున్నారు.. జాతీయ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసిన మన తెలంగాణ ముద్దుబిడ్డ.. విద్యార్థి దశ నుండి నేడు చనిపోయే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలిచిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణానికి నివాళులు అర్పిస్తూ..వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు..

## కమ్యూనిస్టు దిగ్గజం సురవరం మృతి పట్ల ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం, సీపీఐ మాజీ ప్రధాన జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేసి..వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని..భగవంతుడిని ప్రార్థించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి జాతీయస్థాయి నేతగా ఎదిగారని, గతంలో నల్గొండ ఎంపీగా ప్రజా సేవ చేశారని, వామపక్ష ఉద్యమాలు, ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారని వారి సేవలను స్మరించుకున్నారు.

## సురవరంసుధాకర్ రెడ్డి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు భారతదేశంలో అనేక కార్మిక చట్టాలకు ఆద్యం పోసిన పీడిత తాడిత ప్రజల ఆశాజ్యోతి తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా నిలిచిన ధీరుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి వామపక్ష ఉద్యమాలకు దేశంలో కార్మికకర్షగా పీడత ప్రజానీకానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ సత్తుపల్లి రింగు సెంటర్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసులోనే స్కూల్లో బ్లాక్ బోర్డు షాక్ పీసు ప్రభుత్వం ఇవ్వాలని ప్రారంభించిన ఉద్యమాన్ని జిల్లా స్థాయిలో డీఈఓ స్థాయికి తీసుకెళ్లి ప్రతి స్కూల్లో బ్లాక్ బోర్డులో చాక్ పీస్ ఏర్పాటు చేసే విధంగా ప్రారంభమైన తన పోరాట ప్రస్థానం ఏఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా కార్యదర్శిగా ఏఐ వైఫ్ ఆల్ ఇండియా కార్యదర్శిగా సిపిఐ పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శిగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా తన ప్రస్థానంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించి పీడిత తాడిత ప్రజల కోసం కార్మిక కర్షక వర్గం కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అటువైపుల చట్టం తయారు చేయడంలో తన యొక్క పాత్రను చూపించిన యోధుడని ఆయన జీవితం విడత ప్రజలకు దేశానికి అంకితం చేశారని ఆయన మరణం పీత ప్రజానీకానికి తీరనిలోటు అని అని ఆయన అన్నారు భారతదేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలపై అనేక ఉద్యమాలకు రూపకల్పన చేసిన యోధుడని రన్నకాలంలో మతోన్మాద బిజెపి పార్టీని గద్దిదించి కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేయటమే కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన చూపిన మార్గంలో నడుస్తూ కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి టౌన్ కార్యదర్శి నిమ్మటూరిరామకృష్ణ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య టౌన్ కమిటీ సభ్యులు రాజశేఖర్ కోలేటి వెంకటేశ్వర్లు నాగరాజు ఫుట్పాత్ యూనియన్ నాయకులు కృష్ణా రాంబాబు సత్యం వీరస్వామి తులసమ్మ ప్రసాదు జయమ్మ జ్యోతి వెంకటేశ్వర్లు ప్రసాదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కుంటుపడిన పరిపాలన వ్యవస్థను పునరుద్ధరించాలి


**- బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



భారతీయ జనతా పార్టీ ప్రవాసి యోజనలో భాగంగా సత్తుపల్లి మండలానికి విచ్చేసిన రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు , సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివ కృష్ణ ఆధ్వర్యంలో కిష్టాపురం,రేజర్ల ,కొత్తూరు గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకం అయ్యారు. గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిల పదవీ కాలం ఎప్పుడో ముగిసినప్పటికీ ఓడిపోతామన్న భయంతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించటం లేదన్నారు .గ్రామాలలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, గ్రామాలలో పారిశుధ్యం అటకెక్కిందని, తాగునీటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలకు రావలసిన నిధులన్నీ వ్యర్థమైపోతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు తమ గోడును వెళ్ళబోసుకోవడానికి ప్రజాప్రతినిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేయడం జరిగింది. అంతకు ముందు సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక నాయకులతో కలిసి నీళ్లతో కడిగి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అంతేకాక రేజర్ల గ్రామంలో రైతులను కలుసుకోవడం జరిగింది. రైతులు తమకు యూరియా సకాలంలో అందటం లేదని వారి దృష్టికి తేవడం జరిగింది. దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేయటానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని యూరియాను దొంగతనంగా గోడౌన్స్ ల లో నిల్వచేసి చేసిన వారికి కొమ్ముకాస్తూ కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తుందని ఆయన అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ బండారాన్ని బయటపెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన ఎరువులను ఇవ్వాల్సిన దానికన్నా ఎక్కువనే సరఫరా చేస్తుందన్నారు. యూరియా కొరత అతి తక్కువ కాలంలోనే పరిష్కారం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం దృష్టి కూడా తీసుకు వెళ్ళటం జరిగిందన్నారు. కేంద్రం రైతులను ఆదుకోవడానికి ఎరువులపై అత్యధిక సబ్సిడీలు ఇవ్వటమే గాక, ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 రూపాయలు ఇస్తుందని, అంతేగాక ప్రతి సంవత్సరం పంటలకు మద్దతు ధర పెంచడం జరుగుతుందన్నారు. కాబట్టి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షపాత గానే వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు టౌనుమండల అధ్యక్షుడు విజయ్ మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ జిల్లా స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ మండల మాజీ అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాసరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే రహమతుల్లా మండల ఉపాధ్యక్షుడు ఎస్ కే సుభాని సత్యనారాయణ రెడ్డి. సంజీవరెడ్డి. కృష్ణ స్వామి. టౌన్ ప్రధాన కార్యదర్శి శివ యాదవ్ కార్యదర్శి కార్తీక్ సీనియర్ నాయకులు చీకటి వసంతరావు శేషగిరిరావు దారావత్ రామారావు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి గారి మృతికి మాజీ మంత్రి పువ్వాడ సంతాపం..



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సిపిఐ జాతీయ నాయకులు,మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి గారు నిన్న రాత్రి హైదరాబాద్ నందు కొన్ని రోజులగా చికిత్స పొందుతూ మృతి చెందారు.వారి మృతికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలుపుతూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.సుధాకర్ రెడ్డి గారి మృతి కుటుంబానికి,సిపిఐ పార్టీకి తీరని లోటని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,సుధాకర్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

# ఖైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలో వీధిలైట్లు లేక అంధకారం..

**-రాత్రిపూట భయాందోళనకు గురవుతున్న కాలనీవాసులు...పాములు భయంతో భయాందోళనకు గురవుతున్న వైనం..పట్టించుకోని అధికార ఘనం.**

**ఖమ్మం కార్పొరేషన్ సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం మహానగరంలోని ఖైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని విద్యుత్తు స్తంభాలకు ఎల్ వి డి లైట్లు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.రైల్వే కాలనీ లోని రోడ్డు నెంబర్ 1 నుంచి 6,7ఏడు రోడ్ల వరకు ఒకటి రెండు చోట్ల మినహా అన్ని విద్యుత్తు స్తంభాలకు లైట్లు లేకపోవడంతో రాత్రి సమయంలో కాలనీవాసులు నానా రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొ ంటున్నారు.చీకటి పడిందంటే పాములు,విపరీతంగా సంచరిస్తూ ఖాళీ ప్లాట్లు లో నుండి ఇళ్లలోకి ప్రవేశించి ద్విచక్ర వాహనాలు కార్లు ఇండ్లలోనికి సంచరించటంతో ప్రజలు భయపడుతున్నారు.ప్రధానంగా రాత్రి సమయంలో విష సర్పాలతో పాటు దొంగల భయం ఉండటంతో కాలనీవాసులు తీవ్ర ఆవే దనను వ్యక్తపరుస్తున్నారు.తక్షణమే ఈ ప్రాంత ంలోని ప్రతి విద్యుత్తు స్తంభానికి ఎల్ఈడి పెద్ద లైట్లు ఏర్పాటు చేసి కాలనీవాసులు భయాం దోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.అంతేకాకుండా ఇండ్ల పక్కన ఉన్నటువంటి కాళీ ప్లాట్లలో చెత్తాచెదారం తొలగించాలని సంబంధించిన ప్లాట్లు యాజమా న్యానికి సమాచారం అందించాలని స్పందించని ప్లాట్లు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.రోడ్డుకు కాలనీలో అడ్డుగా ఉన్నటువంటి విద్యుత్తు స్తంభాలను తొలగించాలని విద్యుత్తు పోల్సు తక్కువ ఎత్తు నుంచి పెద్ద సైజు పోలీసులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.అదేవిధంగా రైల్వే కాలనీలోని రోడ్డు నెంబర్ 3 సిసి రోడ్డు మంజూరై చాలా రోజులు గడుస్తున్నప్పటికీ సంబంధించినటువంటి అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల నేటి వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభం కాలేదని పక్కనే ఉన్నటువంటి రోడ్లు పనులు ప్రారంభం అయినప్పటికీ ఇంకా కొన్ని రోడ్లు ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ సంబంధించిన కాంట్రాక్టర్ ప్రారంభించకపోవడంతో ఈ ప్రాంత వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.పక్కన రోడ్లు పనులు జరుగుతుండగా అంతకంటే ముందు మంజూరైనటువంటి మిగతా రోడ్లు మంజూరు కాకపోవటం సదర కాంట్రాక్టర్ పనులు ప్రారంభించక పోవడం పట్ల కాలనీవాసులు తీవ్రంగా ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. తక్షణమే మంజూరైనటువంటి సిసి రోడ్లు పనులను రైల్వే కాలనీలో వెంటనే ప్రారంభించాలని వర్షాకాలం మరింత ఉధృతం కాకముందే రోడ్లుత్వరత గతిన పూర్తి చేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.అంతేకాకుండా సిసి రోడ్లతో పాటు సైడ్ డ్రయింగ్ నిర్మాణాలు కూడా వెంటనే చేపట్టే విధంగా నిధులు మంజూరు చేయాలని ఈ ప్రాంతంలోని అనేక మైనటువంటి మౌలిక సదుపాయాల కల్పనకు కార్పొరేషన్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

గత సంవత్సరం ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతమైంది.ఆ సందర్భంగా భారత ప్రభుత్వము ప్రతి సంవత్సరం ఆగస్టు 23వ తేదీని జాతీయ అంతరిక్ష దినోత్సవం గా ప్రకటించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఈరోజు దేశం అంతటా అంతరిక్ష దినోత్సవ వేడుకలు జరి గాయి. ఇందులో భాగంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో విద్యా ర్థులకు అంతరిక్ష దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, ఉప న్యాసం, క్విజ్, పోటీలను నిర్వహించడం జరిగింది. విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ-ఇస్రో ప్రపంచంలోనే అత్యంత ప్రముఖమైన సంస్థగా ఎదిగిందని సుమారు 104 ఉపగ్రహాలను ఒకేసారి అంతరిక్షంలోకి ప్రవేశపెట్టగలిగేంత గొప్ప సంస్థగా ఎదిగిందని కొనియా డారు చంద్రయాన్ 3 విజయవంతం అవడంతో ప్రపంచంలోనే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యుత్తమ సంస్థగా గుర్తింపబడిందని ఆయన కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడు తూ అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా ఎదిగిందని దీనితో భారత ప్రజల అందరూ ప్రపంచం ముందు అత్యంత గర్వోత్సాహాలతో తలెత్తుకు నిలబడినారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమ నేత సురవరం మృతి పార్టీకి తీరని లోటు

**: ఆర్.పి.వి. జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి.., -సయ్యద్ సాదిక్ అలి సంతాపం..**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



సిపిఐ అగ్రనేతలో ఆయన ఒకరు... మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతితో యావత్ భారతజాతీ ఒక పోరాట యోధున్ని కోల్పోయిందని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు..విద్యార్థి దశ నుండి ప్రారంభమైన సుధాకర్ రెడ్డి పోరాట జీవితం అనేక దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందని ఆయన అన్నారు. విద్యార్థి జీవితంలో పాఠశాల సమస్యలపై మొదలైన ఆయన పోరాట జీవితం తుది వరకు కొనసాగిందనీ, విద్యార్థి నాయకునిగా, యువజన నాయకునిగా అఖిల భారత స్థాయిలో పని చేసిన సు రవరం పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ విస్తరణకు కృషి చేశారన్నారు. మూడు దశాబ్దాల కాలంలో భారత పార్లమెంట్లో రూపుదిద్దుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టానికి సంబంధించి డ్రాఫ్ట్ తయారీలో సురవరం కీలక పాత్ర పోషించారని తెలిపారు. నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనంగా చెప్పుకునే సుధాకర్రెడ్డి గొప్ప మార్కిస్టు మేధావి అని, తన కంచు కంఠంతో ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటి, పరిష్కారం కోసం పరితపించే వారని, ఆయనతో తనకు స్నేహ బంధం ఉందని, సురవరం మృతి వామపక్షా ఉద్యమానికి తీరని లోటని ఆయన మృతితో ఓ పేదల గొంతుక ముగబోయిందన్నారు. సంతాపం తెలిపిన వారిలో సంస్థ రాష్ట్ర కమిటీ బాధ్యులు తదితరులు ఉన్నారు..

# సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల ఎమ్మెల్సీ తాతా మధు సంతాపం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ లోక్‌సభ సభ్యులు శ్రీ సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం పట్ల ఎమ్మెల్సీ %డ% ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సంతాపం వ్యక్తం చేశారు.ప్రజా స్వామ్య విలువలకు అంకితభా వంతో, సామాజిక న్యాయ సాధనకు తన జీవితాన్ని అర్పించిన గొప్ప కమ్యూనిస్టు యోధుడిని దేశం కోల్పోయిందని, విద్యార్థి ఉద్యమాల నుంచి జాతీయ రాజకీయాల దాకా ఆయన చేసిన ప్రయాణం ప్రజాసేవకు మార్గదర్శకం, నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గానికి రెండు పర్యాయాలు ఎంపీగా సేవలందించిన ఆయన, పార్లమెంటరీ వ్యవస్థలో విలువలతో కూడిన రాజకీయానికి ప్రతినిధిగా నిలిచాయని తన సంతాప సందేశంలో ఎమ్మెల్సీ తాతా మధు పేర్కొన్నారు. సీపీఐ ప్రధాన కార్యదర్శిగా ఆయన నిర్వహించిన బాధ్యతలు, వామపక్ష ఐక్యతకు చేసిన కృషి చిరస్మరణీయమైనవి అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయన ప్రకటించిన మద్దతు, ప్రజల పట్ల ఆయనకు ఉన్న అనురాగం, సామాజిక సమస్యలపై ఆయన చూపిన చైతన్యం, నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయి అని అన్నారు.ఈ విషాద సమయంలో శ్రీ సురవరం సుధాకర్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు, వారి కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి, కార్యకర్తలకు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో అందుబాటులోకి బేయర్ కామలస్

**ఖమ్మం మేజర్ న్యూస్ :**




భారతీయ కూరగాయల సాగులో రైతులు ఎక్కువగా ఎదుర్కొంటున్న సమస్య ఆకు, కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాలు. వీటిని నియంత్రించడానికి ఇప్పటివరకు మార్కెట్లో ఉన్న మందులు తక్షణం పనిచేసినా, దీర్ఘకాలికంగా ప్రభావం చూపడంలో విఫలమవుతున్నాయి. దీంతో రైతులు ఒకే పంటలో అనేకసార్లు మందులు వేసి ఖర్చులు పెంచుకోవాల్సి వస్తోంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని బేయర్ కంపెనీ కొత్తగా 'కామలస్' అనే ఇన్సెక్టిసైడ్‌ను మార్కెట్లోకి తెచ్చింది. ఈ ఉత్పత్తి ప్రత్యేకత ఏమిటంటే, ఇది ద్వంద్వ-తరహా చర్యతో పనిచేస్తుంది. కీటకాలు వెంటనే తినకుండా ఆపడంతో పాటు మొక్కను వేర్ల నుండి ఆకుల వరకు రక్షించే సామర్థ్యం కలిగి ఉంది. రైతులు పదే పదే మందు వేయాల్సిన అవసరం లేకుండా దీర్ఘకాలిక రక్షణ లభిస్తుంది. దీంతో సమయం, శ్రమ, ఖర్చులు తగ్గుతాయి. ప్రస్తుతం దేశంలో కూరగాయల డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. కూరగాయల నాణ్యత, దిగుబడి మెరుగుపడితే దేశీయ వినియోగంతో పాటు ఎగుమతులు కూడా పెరుగుతాయి. బేయర్ ప్రతినిధి మోహన్ బాబు మాట్లాడుతూ %-% "కూరగాయల సాగు దేశ పోషక భద్రతకు మాత్రమే కాదు, ఆర్థికంగా కూడా కీలకం. కామలస్ వాడటం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతారు. అదే సమయంలో దేశ ఎగుమతి అవకాశాలు కూడా పెరుగుతాయి" అని అన్నారు. ఆగస్టు 2025 నుంచి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 11 రాష్ట్రాల్లో కామలస్ అందుబాటులోకి రానుంది. 150, 300 మిల్లీ లీటర్ల ప్యాక్‌లలో రైతులు దీన్ని కొనుగోలు చేయవచ్చు.

# వక్ఫ్ భూములు నిరుపేద ముస్లిం మైనారిటీలవే...

-పోరాడి సాధించుకుందాం

-వక్ఫ్ భూముల పరిరక్షణ సమితి కి అండగా ఆర్.పి.వి.

-ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారంలో ఆర్ పి వి.

-ఆర్పివి ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ కార్యాలయంలో వక్ఫ్ భూముల పరిరక్షణ సమితి మహిళల సన్నాహక సమావేశం..



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ భూములను అర్హులైనముస్లిం మైనార్టీ నిరుపేదలందరికీ అందించి వారికి సామాజిక, ఆర్థిక రంగాలలో ఎదిగే విధంగా వక్ఫ్ చట్టం కృషి చేయాలని, అందుకు తమ హక్కులను శాంతి మార్గంలో పోరాడి సాధించుకుని తీరుతామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అన్నారు.. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సంస్థ జిల్లా కార్యాలయంలో వక్ఫ్ భూముల పరిరక్షణ సమితి కు చెందిన ముస్లిం మైనారిటీ మహిళలు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థను మద్దతు కోరారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం వక్ఫ్ భూముల పరిరక్షణ సమితికు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని, అంతే కాకుండా వక్ఫ్ భూములను నిరుపేద ముస్లిం మైనార్టీలందరికీ అందే విధంగా తమ కార్యచరణ ఉంటుందని సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. వక్ఫ్ బోర్డు కు సంబంధించిన నియమనిబంధనలు, వక్ఫ్ చట్టంలో ఉన్నటువంటి అంశాలను వక్ఫ్ బోర్డు చట్టం ప్రకారం అర్హులైన నిరుపేద ముస్లిం మైనార్టీలందరికీ వాణిజ్య సముదాయాల కల్పనలో భాగంగా ఆర్థిక ప్రగతిని అందించేందుకు తమ కార్యచరణ ఉంటుందన్నారు. వక్ఫ్



భూముల పరిరక్షణ సమితికి తమ సంస్థ అండగా ఉంటుందన్నారు.. భారతదేశ వ్యాప్తంగా గల వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో గల వక్ఫ్ భూముల వివరాలు, వాటి జాబితాను వక్ఫ్ బోర్డు చైర్మన్ ద్వారా తెప్పించుకొని అర్హులైన నిరుపేద ముస్లిం మైనార్టీలకు అందించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన వివరించారు.. ముస్లిం మైనార్టీ మహిళా విభాగ సన్నాహక సమావేశంలో నాయకురాళ్ళు నాజ్మిన్, ముంతాజ్ నస్రిన్.. హనీఫా, ఆఫ్రిన్, ఆరిఫా, ముంతాజ్, ఫాతిమా రాఫియా, మదర్ సాహెబ్, బాబు, ఇస్మాయిల్, . యాకూబ్, జాఫర్, సత్తార్, సలీం , కలీం జమీల్ తదితరులు పాల్గొన్నారు..

## మార్వాడీలు గో బ్యాక్ సరికాదు

## స్థానికులు వారితో పోటీ పడండి

: ప్రముఖ న్యాయ నిపుణులు, విద్యావేత్త మహమ్మద్ అసద్

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఇటీవల తెలంగాణలో మొదలైన మార్వాడి గో బ్యాక్ నినాదం , ఉద్యమం సరికాదని ప్రముఖ న్యాయ నిపుణులు ,విద్యావేత్త మహమ్మద్ అసద్ శనివారం ప్రకటనలో తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దేశంలో ఏ ప్రాంతం వారైనా ఏ ప్రాంతంలోనైనా వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ ఉందని , ఆ ప్రజాస్వామిక స్వేచ్ఛ లో భాగంగా మార్వాడీలు కూడా మన తెలుగు రాష్ట్రాలలో వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. స్థానిక వ్యాపారులు వారితో పోటీ పడలేక ఒక సంఘటనను ఆధారం చేసుకుని మార్వాడీలు గో బ్యాక్ అనటం ఏ విధంగానూ సమర్థనీయం , సమంజసం కాదన్నారు. విదేశాలలో మన భారతీయులు పనిచేస్తున్నారని అక్కడ ఇలాంటి వివాదం లేదని పేర్కొన్నారు. మన పాలమూరు కార్మికులు దేశవ్యాప్తంగా పొట్టకూటి కోసం వలసలు వెళు _తున్నారని, ఇలాంటి నినాదమే అక్కడ వినిపిస్తే ఎలా ఉంటుంది అంటూ ప్రశ్నించారు. కొన్ని పనులు బీహార్ పశ్చిమ బెంగాల్ కార్మికులు మాత్రమే చేస్తున్నారని , వారికి ఆ పనులలో నాణ్యత , నైపుణ్యం ఉన్నదని కాబట్టి కొన్ని నిర్మాణ పనులలో వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. దూర దృష్టి , సాంకేతిక , వ్యాపార విస్తరణ కారణంగా మార్వాడీలు అనేక రంగాలలో విస్తరించు కు పోయారన్నారు. స్థానిక వ్యాపారులు కూడా వారితో పోటీపడి విజయం సాధించాలని సూచించారు. ఏ రంగంలోనైనా పోటీ పడితేనే రాణించగలమని తెలిపారు.

## డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ ల సరఫరా కొరకు

## ఆగస్టు 27 లోపు టెండర్లు దాఖలు చేయాలి....

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి

ఖమ్మం (సూర్య బ్యూరో):

5 డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ ల సరఫరా చేయడానికి టెండర్లు దాఖలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీల్డ్ కవర్ టెండర్లను ఆఫ్ లైన్ పద్ధతిన ఆగస్టు 27 మధ్యాహ్నం 3.00 గంటల్లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో అందజేయాలని, 27 లోగా దాఖలైన టెండర్ లను ఆగస్టు 28 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఫైనల్ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చిట్టి చేతులు - గట్టి సంకల్పం

-స్మార్ట్ కిడ్జ్ లో ఆకట్టుకున్న ఎకో ఫ్రెండ్లీ గణనాథుల తయారీ

-మట్టి గణపయ్యలను తయారు చేసిన చిట్టి చేతులు

-చైతన్య పరిచిన ఎకో ఫ్రెండ్లీ అవగాహన ర్యాలీ









ఖమ్మం (సూర్య బ్యూరో):



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు తమ చిట్టి చేతులతో ఎకో ఫ్రెండ్లీ గణనాధులను తయారు చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ఎకో ఫ్రెండ్లీ గణపయ్యాలనే పూజించాలని తెలియజేస్తూ చిన్నారులు ఉత్సాహంగా ఎకో ఫ్రెండ్లీ గణపతులను తయారు చేశారు. వివిధ రూపాలలో వినాయక ప్రతి మలను అందంగా రూపొందించారు. మట్టి గణపయ్యలను శోభాయవ ానంగా తీర్చిదిద్దారు. పలు రకాల కూరగాయలతో, పండ్లతో ,పూలతో ,దినుసులతో, బియ్యం, బిస్కెట్స్ , ఇడ్లీ, ఆకులు పలు రకాల ఆకృతులలో గణనాధులకు రూపం ఇచ్చారు. అనంతరం చిన్నారులు రూపొందించిన ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలతో నగరంలోని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపయ్యలనే పూజించాలని, పర్యావరణాన్ని రక్షించాలని, రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాలను పూజించకుండా పర్యావరణానికి రక్షణ కల్పించాలని కోరుతూ జరిపిన ర్యాలీ అందరిని విశేషంగా ఆకట్టుకుని, చైతన్యపరిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, భక్తులందరూ మట్టి వినాయకులతోనే గణేష్ వేడుకలను, పూజా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పర్యావరణాన్ని, చెరువులను, నీటి వనరులను కాలుష్యరహితంగా ఉంచడానికి ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలకే పూజలు జరపాలని తెలియజేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా తమ పాఠశాలలో కాలుష్యరహిత పర్యావరణ రక్షణ కోసం ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రతిమలనే పూజించాలని అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులతోనే మట్టి గణపయ్యలు తయారు చేయడం జరిగిందని తెలిపారు గణేష్ వేడుకలను పర్యావరణహి తంగా, ఆధ్యాత్మికంగా, కాలుష్య రహితంగా ప్రజలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

















# ఆర్టీవో ఆకస్మిక తనిఖీలు



**అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)** – మండలకేంద్ర గొల్లగూడెం సీతారామ ప్రాజెక్ట్, కెనాల్ సమీపంలో శనివారం ఆర్టీవో ఫారూక్ ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలను ఆపి పత్రాలు పరిశీలించారు. అనంతరం వాహన యజమానులకు పలు సూచనలు అందజేశారు. వాహనదారులు సమయానికి టాక్సులు చెల్లించాల్సిందేనని అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా వాహనం నడపడం నేరమని హెచ్చరించారు. సీటు బెల్టులు, హెల్మెట్లు వాడటం తప్పనిసరి అని ఆయన సూచించారు. అంతేకాకుండా డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లలో మాట్లాడరాదని, దానివల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అలానే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఆర్టీవో హెచ్చరించారు. వాహనాల లైసెన్స్‌లు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

# రథం గుట్టకి మహర్దశ

### జిల్లా అడ్వెంచర్ టూరిజం అధికారులు పరిశీలన





**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)** – మణుగూరు మండల కేంద్రం గుట్ట ప్రాంతంలో ఎత్తైన కొండలు, పచ్చని అడవులు, జలప్రవాహాలతో గత కొంతకాలంగా ఈ ప్రాంతాన్ని పర్యాటకులు సందర్శిస్తున్నారు. దానిలో భాగంగా రథం గుట్ట త్వరలోనే సాహస పర్యాటకులకు కేంద్ర బిందువుగా మారనుంది. అడ్వెంచర్ టూరిజం అభివృద్ధికి సంబంధించి అధికారుల బృందం శనివారం ఉదయం రథం గుట్ట పరిసరాలను సందర్శించి భౌగోళిక పరిస్థితులు, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ అంశాలను పరిశీలించింది. జిప్‌లైన్, జిప్ బైక్, గ్లాస్ బ్రిడ్జ్, రాకెట్ ఈజెక్షన్ వంటి ఆధునిక అడ్వెంచర్ యాక్టివిటీలు ఇక్కడ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ఈ సదుపాయాలను రూపొందించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ ద్వారా స్థానికులకు విస్తృత ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మార్గదర్శకులు, ట్రైనర్లు, మెయింటెనెన్స్ సిబ్బంది వంటి రంగాల్లో ఉద్యోగాలు ఏర్పడతాయి. అదనంగా స్థానిక హస్తకళా, చిన్న పరిశ్రమలకు మార్కెట్ విస్తరించనుంది. పర్యాటకుల కోసం ఇన్ఫర్మేషన్ సెంటర్లు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.ప్రాజెక్ట్ అమలులో వృక్ష సంరక్షణ, కాలుష్య నియంత్రణ, వ్యర్థ నిర్వహణ వంటి సస్టైనబిలిటీ చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని అధికారులు స్పష్టం చేశారు. రహదారులు, ట్రెయిల్‌లు, వ్యూయింగ్ పాయింట్లు పర్యాటకుల సౌకర్యార్థం అభివృద్ధి చేయబడతాయి.రథం గుట్టలో అడ్వెంచర్ టూరిజం ప్రాజెక్ట్ విజయవంతమైతే, ఈ ప్రాంతం సహజ సౌందర్యం, ఆధునిక సాహస క్రీడల మేళవింపుతో ప్రత్యేక గుర్తింపును పొందనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక బృందం, తహసిల్దార్ అద్దంకినరేష్, ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి ఉపేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యయత్నం



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** – కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు రేవంత్ తెలిపిన వివరాల మేరకు.. రామంజిగూడెం గ్రామానికి చెందిన గొగ్గెల రేణుకకు 8 నెలల క్రితం పినపాక మండలం పోట్లపల్లికి చెందిన కార్తీక్ తో వివాహమైంది. కుటుంబ కలహాలతో రేణుక గడ్డి మందు తాగగా భర్త కార్తీక్ ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు.

# జాతీయ క్రీడ దినోత్సవాన్ని ప్రారంభించిన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ

### అన్ని క్రీడలను ఒకే మైదానంలో చూడాలి...

### డాక్టర్ యుగంధర్ రెడ్డి



**పాల్వంచ,సూర్య (మేయర్ న్యూస్)** – పట్టణపరిధిలో శ్రీనివాస్ కాలనీలోని మినీ స్టేడియంలో జాతీయ క్రీడలను ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ శనివారం ప్రారంభించారు. రాష్ట్ర యువజన, క్రీడ శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పిలుపుమేరకు ఈనెల 23 నుండి 31 వరకు 9 రోజులు పాటుగా జాతీయ క్రీడ పోటీలను మండల స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడలు నిర్వహించాలని ఆటల వల్ల విద్యార్థులకు మంచి ఆరోగ్యాన్ని కలుగుతుందన్నారు. స్పోర్ట్స్ కు జిల్లా కలెక్టర్ అన్ని రకాలుగా సహాయం అందిస్తున్నారని, అన్ని స్పోర్ట్స్ అసోసియేషన్స్ వారు ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా యువజన, క్రీడా శాఖ అన్ని వేళలో సహకార అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం జాతీయ క్రీడ వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం లో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కొన్ని క్రీడా ప్రాంగణాలను పెంచుకోవడం పట్ల జిల్లా కలెక్టర్ కు, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారికి అభినందనలు తెలియజేసారు. రానున్న కాలంలో మరిన్ని క్రీడా మైదానాలు బ్యాట్మెంటన్ రైఫిల్ షూటింగ్ రన్నింగ్ ట్రాక్ వివిధ క్రీడలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ భాస్కర్, కోశాధికారి వంశీ, టెన్నిస్ కోచ్ డానియల్ రాంబాబు, ఆర్చరీ కోచ్ కళ్యాణ్, ఆర్ఐ సి ఐ కృష్ణారావు, మసూద్, టెన్నిస్ క్రీడాకారులు, ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకే కేంద్రంపై విమర్శలు

### జూలూరుపాడు మండల రైతుల కాంగ్రెస్ అన్యాయం చేస్తోంది

### యూరియా కొరత కాంగ్రెస్ ఘనకార్యమే

### జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – కాంగ్రెస్ అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకునేందుకే కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు.బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బైకు ర్యాలీ నిర్వహించారు.కొమరం భీం విగ్రహం వద్ద నుంచి ప్రారంభించి తాహాశిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తాహాశిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మండలంలో నెలకొన్న స్థానిక సమస్యలపై తాహాశిల్దార్ తూమాటి శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతు జూలూరుపాడు మండలం వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ భూములకు సీతారామ ప్రాజెక్టు ద్వారా తక్షణమే కాలువలు ఏర్పాటు చేసి రైతాంగ భూములకు నీళ్ళ అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ ప్రాంతంలో భూములు కోల్పోయిన రైతులకు నీళ్లు ఇవ్వకుండా వేరే ప్రాంతాలకి నీళ్లు ఇవ్వడం ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి కాంగ్రెస్ అన్యాయం చేయడమేనన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో కాంగ్రెస్ కార్యకర్తలకే ఇవ్వడం,వేరే పార్టీ అయితే ఇల్లు ఇవ్వబోమని చెప్పడం సరైంది కాదన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. పార్టీలతొ సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికి పక్క గృహాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 50 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా ను కృత్రిమ కొరత సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యానికి కప్పుపుచ్చుకోవడానికి కేంద్రంపై విమర్శలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలొ ఉన్న రాష్ట్రాల్లో యూరియా కొరత ఏర్పడుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు.అర్హులకు పక్కా గృహాలు,నూతన పెన్షన్ లు, కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చెయ్యాలని నెల్లూరు కోటేశ్వరరావు డిమాండ్ చేసారు.అనంతరం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ఆధ్వర్యంలో రైతుల పొలాలకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిలుకూరి రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, నున్న రమేష్,సిరపురపు ప్రసాద్,తెల్లం నరసింహారావు, అన్నవరపు సత్యనారాయణ, నిమ్మటూరి రామారావు, ధారావత్ బాలకిషన్, భూక్య రాంబాబు, చరణ్, రవి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సిపిఐ సమితి సభ్యులుగా చంద్ర నరేంద్ర కుమార్ ఎన్నిక

### చంద్ర ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన సిపిఐ నాయకులు

### రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపిన నరేంద్ర కుమార్



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులుగా జూలూరుపాడు కు చెందిన చంద్ర నరేంద్ర కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 4వ రాష్ట్ర మహాసభల్లో చంద్ర నరేంద్ర కుమార్ ను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు. విద్యార్థి రాజకీయాల నుంచి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులుగా,సిపిఐ జూలూరుపాడు మండల కార్యదర్శి గా,సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శిగా,ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యునిగా గతంలో ప్రముఖ న్యాయవాదిగా ఉన్న నరేంద్ర కుమార్ ప్రస్తుతం సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు గా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా, సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు.రాష్ట్ర మహాసభలలో ఆయనను పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నరేంద్ర తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు. సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేయడంలో కృషి చేస్తానని, తనపై నమ్మకంతొ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు రావు,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాబీర్ పాషా లకు నరేంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన నరేంద్ర కుమార్ కు సిపిఐ మండల సమితి నాయకులు,మిత్రులు అభినందనలు తెలిపారు.

# సురవరం మరణం వామపక్ష,ప్రజాస్వామ్య ఉద్యమాలకు లోటు

**సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డికి నివాళి**

**నాటి యువతకు సుధాకర్ రెడ్డి ఒక స్ఫూర్తి**

**సురవరం పోరాటాలను కొనియాడిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపిన్ని**



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)** – కమ్యూనిస్టు యోధుడు,సిపిఐ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఐ మండలం సమితి ఆధ్వర్యంలో సూరవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుండెపిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942 మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొన్‌రేవ్‌పల్లిలో జన్మించారని, విద్యార్థి దశ నుండే వామపక్ష భావాలను పునికిపుచ్చుకొని అంచెలంచెలుగా ఎదుగుతూ ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు.అనతి కాలంలోనే ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తూ తన సేవలను అందించారని తెలిపారు. సురవరం నేతృత్వంలో పనిచేసిన విద్యార్థి,యువజన నాయకులు వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు. సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్తని,నాటితరం విద్యార్థి,యువజనులకు ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు.గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్‌గా కీర్తి గడించారని,జాతీయ స్థాయిలో ఆయన ప్రసంగాలు మేధావులు ఆకట్టుకోవటమే కాకుండా ఆయన ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శకంగా ఉండేవన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమాలకే కాకుండా తెలుగు ప్రజలకు కూడా తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎల్లంకి మధు,గార్ల పాటి వీరభద్రం, ఎస్కె చాంద్ పాషా, అనుమల అశోక్, కొండ వీరయ్య, నిమ్మ టూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్, పానుగంటి మహేష్,పసుపులేటి పవన్,తుమ్మ వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, లక్ష్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో పర్యటించిన సింగరేణి డైరెక్టర్

**బొగ్గు ఉత్పత్తి పై పలు సూచనలు అందజేసిన వెంకటేశ్వర్లు**





**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)**– మణుగూరు పరిధిలో ఉన్నటువంటి బొగ్గు గనులను సింగరేణి సంస్థ ప్రణాళికలు, ప్రాజెక్టుల విభాగం డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ ప్రధాన అధికారి దుర్గం రాంచందర్‌తో పాటు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మొదట పగిడేరు సింగరేణి తాప విద్యుత్ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, ప్రస్తుతం ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచే అవకాశాలపై సంబంధిత ఇంజినీర్లతో చర్చించారు. అనంతరం పీకేఓసీ–4 గనిని సందర్శించి, వర్షాకాలం కారణంగా గనులలోకి చేరిన నీటిని యంత్రాల సహాయంతో వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.తరువాత మణుగూరు బొగ్గు గనిని సందర్శించిన వెంకటేశ్వర్లు, బొగ్గు రవాణా నిరంతరంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. పని సమయాన్ని సమర్థవంతంగా వినియోగించి ఉత్పత్తి లక్ష్యాలను సాధించడమే కాకుండా, సంస్థ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ పర్యటనలో పరిశోధన విభాగం ప్రధాన అధికారి కనకయ్య, అన్వేషణ విభాగం ప్రధాన అధికారి శ్రీనివాస్, ఉప ప్రధాన అధికారులు రాజ్‌కుమార్, దయాకర్, రమేష్ బాబు, భద్రతాధికారి శ్రీనివాస్, స్థిరాస్తి అధికారి బాబుల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తోలకం చేస్తే కఠిన చర్యలు - మైనింగ్ ఏడి దినేష్





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – జూలూరుపాడు మండల పరిధిలోని ప్రభుత్వ భూములు,గుట్టలలోని మట్టిని రాత్రి వేళల్లో జెసిబిలతో తోడి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్,జూలూరుపాడు తహశీల్దార్ సంయుక్తంగా అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు.తవ్వకాలు జరిపిన ప్రదేశాల్లో మైనింగ్ శాఖ ఏడి దినేష్,తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై రవి పర్యటించిన అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని జెసిబి యజమానులు, ట్రాక్టర్ల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములు,గుట్టలలో తవ్వకాలు జరిపితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.పర్యావరణాన్ని విధ్వంసం చేయాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమించి మట్టి తవ్వకాలు జరిపితే వాహనాలను సీజ్ చేసి, యజమానులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ ఆదినారాయణ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమావాస్య అన్నదానం... మహాభాగ్యం

**పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు**



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)** – అమావాస్యను పురస్కరించుకొని అన్న సంతర్పణ చేయడం అభినందనీయమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. శనివారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబసభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని, చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు కొదుమూరి శ్రీనివాసరావు, కంబంపాటి రమేష్, గునపాటి ఆనంద్, జీవీ, వీరభద్రం, అచ్యుతం, ప్రకాశరావు, సుదర్శన్, సురేష్, సుదాకర్, నగేష్, అనంతం, సత్య నారాయణ, ఉమా మహేశ్వరరావు, రమేష్ , జయప్రకాష్, లక్ష్మణ్,కేవి పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యసనాలకు బానిస కావద్దు

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన**



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)** – అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గొందిగూడెం ప్రభుత్వఆశ్రమ,పోలీస్ శాఖ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఆయన సూచించారు. డ్రగ్స్, ర్యాగింగ్, గాంజాయి వాడకం, సైబర్ నేరాలు,అంశాలపై అవగాహన కల్పించారు. ఇలాంటి దుర్వ్యసనాలు, నేరాలు జీవితాన్ని చెడగొడతాయని విద్యార్థులకు హితవు పలికారు. చదువుతూనే పేదరికాన్ని నిర్మూలించవచ్చని, లక్ష్యంతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. పాఠశాల పరిసరాల్లో చట్టవ్యతిరేక చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ యోగితవాణి, గొందిగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోడిగా రామారావు, సీనియర్ ఉపాధ్యాయుడు వీరస్వామి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది కోటి, మహేష్, టీఎస్పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్పిసి వేతనాలు అమలు చేయాలి



**ఇల్లందు, సూర్య అర్బ (మేజర్ న్యూస్)** – సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని ఎస్ సి సి డబ్ల్యు అధ్యక్షులు ఎండి రాశుద్దిన్, రీజియన్ అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఇల్లందు జె కే సివిల్ కాంట్రాక్ట్ అడ్డవద్ద ఆయన అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీలో మాట్లాడారు. 2013లో ఐదు జాతీయ సంఘాలు కోల్ ఇండియా యాజమాన్యం ఒప్పందం ప్రకారం సింగరేణిలో హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలో ఈ వేతనాలు అమలవుతున్నాయని సింగరేణిలో జాతీయ సంఘాల మెతక వైఖరి వల్ల అమలు కావడం లేదని విమర్శించారు.ఈ సంవత్సరం లాభాల వాటలో 15శాతం బోనస్ కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేసారు .కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల, చట్టబద్ధహక్కులు,సమాన పనికి సమాన వేతనం, సమస్యల సాధనకై సెప్టెంబర్ 7న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేస్తున్నామని ఈ సదస్సుకు సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కార్మిక వర్గాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు,కార్మికులు పాల్గొన్నారు.

# శాస్త్రీయవిద్యావిధానంపైఉద్యమాలను నిర్మించాలి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో శాస్త్రీయ విద్యా విధానంపై ఉద్యమాలు నిర్మించాలని శనివారం జిల్లా నాయకులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల నాయకులు ఎ .లోకేష్.అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి జె. గణేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై, మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయని, సామాజిక అంశమైన విద్యను ,వ్యాపార సరుకుగా మారుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం, ప్రైవేటు, యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన, పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని, కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట, విద్యార్థులను పరుగులు పెట్టించి,మానసిక వత్తిడికి గురి చేస్తున్నారన్నారు. విద్యారంగంలోని సమస్యలపై ,పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఈ సభలో నాయకులు ఎ. లోకేష్, బి. ప్రశాంత్, రాజేశ్వరి, ఉష, దీపిక, సాయి కిరణ్ ,ఎం. ఉపేందర్, తిలక్ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులపట్ల చిత్తశుద్ధి లేదు

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద. నాగక్రిష్ణ



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తు మీద చిత్తశుద్ధి లేదని , విద్యార్థుల హక్కులను ఈ రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద.నాగక్రిష్ణ ప్రభుత్వంపై మండిపడ్డారు.భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఎస్ఎఫ్ఐ భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద. నాగక్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ 8,158 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా ఉచిత పథకాల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వానికి అందాలపోటీల పేరుతో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి బడ్జెట్ ఉంటుంది గాని , దేశ భవిష్యత్ పౌరులు అయిన విద్యార్థులకు వచ్చే స్కాలర్షిప్ లను విడుదల చేయడానికి లేకపోవడం సిగ్గు చేటు అని వాపోయారు. స్కాలర్షిప్ లో విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. స్కాలర్షిప్ లు విడుదల కాలేదని సాకుతో విద్యార్థుల సర్టిఫికెట్లను ప్రైవేటు విద్యాసంస్థలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. చదువుకునే గ్రామీణ విద్యార్థులు తమ చదువులను ముందుకు కొనసాగించుకోలేక మధ్యలోనే చదువును మానివేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పేదవిద్యార్థులు ఇంత ఇబ్బంది పడుతున్నా కూడా ప్రభుత్వానికి ఇసుమంతైన చలనం లేకుండా కుక్కతోక వంకర లాగా ప్రవర్తిస్తుంది. ప్రభుత్వం ఇలాగే విద్యార్థుల పట్ల వివక్ష చూపెడితే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల నాయకులు సురేష్ , రాము , జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సిపిఐ కార్యాలయంలో సూరవరంకి ఘన నివాళి



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** సిపిఐ అగ్ర నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం రాత్రి హైదరాబాదులో మృతి చెందారు. ఈ సందర్భంగా మండలంలోని స్థానిక బాబు క్యాంపు సిపిఐ పార్టీ ఆఫీస్ (రజబ్ అలీభవన్)లో సంతాప కార్యక్రమం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి అధ్వర్యంలో శనివారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, ఆయన పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు మరచిపోలేనివని, ఆయన మరణం పార్టీకి తీరనిలోటని తెలిపారు. ఆయన మరణం బాధాకరమని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎస్ సి డబ్ల్యు (ఏఐటీయూసీ) వంగ వెంకట్ , జిల్లా సమితి సభ్యులు బాబు క్యాంపు మాజీ ఉపసర్పంచ్ పోలమూరి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు వీరాస్వామి, రాంచందర్ , ఏఐటీయూసీ నాయకులు రమణమూర్తి, ఎన్ కే నగర్ మాజీ ఉపసర్పంచ్ రాంజి ,మల్లికార్జున్ , కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ బాబ్జి,సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కమిటీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి గణనాధులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

### మోటూరు మోహన్



**అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్) –** మట్టితో తయారు చేసిన వినాయకులతో పర్యావరణానికి ఎంతో మేలని బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం కన్వీనర్ మోటూరు మోహన్ అన్నారు. శనివారం మామిళ్ళవారిగూడెం తన నివాసంలో మోహన్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాలపైన అవగాహన ఉండాలన్నారు. ప్రజలందరూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా కెమికల్స్ లేని మట్టి వినాయకులను ప్రతిష్ఠించి, పూజించాలని సూచించారు. ఇంకా అయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధిని పొందడానికి రుణాలు ప్రభుత్వం అందించాలని అన్నారు. విద్య, వైద్యం అన్ని రంగాలలో కూడా గ్రామీణ ప్రాంతం విద్యార్థులు రాణించాలని కోరారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

### నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతను కోల్పోయాం

### ఫ్లోరైడ్ సమస్యకు దారి చూపిన దిశాలి సురవరం

### సుధాకర్ రెడ్డికి చిత్రపటాని నివాళులు అర్పించిన సీపీఐ, ప్రజాసంఘాల శ్రేణులు.




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి(83) మరణం వామపక్ష, ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం హైదరాబాదులో సురవరం సుధాకర్ రెడ్డి మృతి చెందారు. సూరవరం మృతికి సంతాపంగా శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సిపిఐ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. తొలిత సురవరం మృతికి సంతాప సూచికంగా పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న అరుణ పతాకాన్ని అవతనం చేశారు. అనంతరం సురవరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు అని, విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మిక హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన నిత్యం పోరాటం సాగించారునీ. ప్రధానంగా 21 ఏళ్లకు ఓటు హక్కు ఆనాడు దేశంలో ఉంటే రెండు దశాబ్దాల పాటు 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించాలని జరిగిన ఉద్యమంలో కీలకంగా నిలిచి యువజన రాజకీయ హక్కులకు కలగజేసారని తెలిపారు. ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అధ్యక్ష, ప్రధానకార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష, ప్రధానకార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారునీ, ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు. సురవరం చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త అని కొనియాడారు. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన, 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. అయినా ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళులర్పించిన వారు అవుతామని, నాయకులు కార్యకర్తలు ఈ బాధ్యతలు స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. సురవరం ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించాలని పార్టీ శ్రేణులను కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు గుండాల నాగరాజు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, ప్రజాసంఘాల నాయకులు బి చెన్నయ్య, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, వల్లపు యాకయ్య, జకరయ్య, గౌస్ పాషా, కాసర్ల రామారావు, శెట్టి చేరాలు, గాజుల సత్యనారాయణ, జోగయ్య చారి, వెంకన్న, బీవీ సత్యనారాయణ, కరీం, శ్రీనివాసరావు, రమేష్, అల్లి వెంకటేశ్వర్లు, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారిల ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం






**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ రాజయోగిని దాది ప్రకాష్ మ మనీ జీ 18వ పుణ్య తిథి సందర్భంగా ఆగస్టు 23, 24 రెండు రోజులపాటు బ్రహ్మకుమారీస్ స్థానిక సేవ కేంద్రంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. బ్రహ్మకుమారీలు కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్, వాసవి క్లబ్, లైన్స్ క్లబ్ వారి విశేష సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని దానాలలో రక్తదానం ఎంతో శ్రేష్ఠమైనదని, రక్తదానం చేయటంతో వేరే వారికి ప్రాణదానము చేసిన వారమవుతామన్నారు. ప్రశాంతమైన వాతావరణం లో ఈ రక్తదాన శిబిరాన్ని బ్రహ్మకుమారీలు నిర్వహించటం సంతోషంగా ఉందని తెలియజేశారు. రక్తదాన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రాంప్రసాద్ , గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్ బీ డాక్టర్ బాలయ్యగా, పాస్ట్ డిస్టిక్ గవర్నమెంట్ లైన్స్ క్లబ్బీ డాక్టర్ దొర ఎంఎస్ ఆర్ఎంవో గవర్నమెంట్ హాస్పిటల్ పాల్వంచబీ డాక్టర్ కోరా యాదవ్ పీడియాట్రీషియన్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పాల్వంచబీ యు తిరుపతి రెడ్డి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా చైర్పర్సన్బీ డాక్టర్ సుధాకర్ ఆర్థోపెడిక్ లైన్స్ క్లబ్ ఆఫ్ కిన్నెర పాల్వంచబీ ప్రసాద్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కిన్నెర పాల్వంచ అతిథులుగా విచ్చేసి రక్తదాన ప్రాముఖ్యతను తెలియజేశారు. రక్తదానం మరొకరికి నిండు జీవితాన్ని ఇస్తుంది అని చెప్పారు. కొన్ని నిమిషాల రక్తదానంతో వేరే వారికి కొన్ని సంవత్సరాల ఆయుష్షుని ప్రసాదించగలుగుతాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి చరిత, బ్రహ్మకుమారి ప్రశాంతి, బ్రహ్మకుమారి పార్వతి, బ్రహ్మ కుమార్ బాను మూర్తి , బ్రహ్మకుమారి దుర్గయ్య, పాల్గొన్నారు. ఉత్సాహంగా రక్త దానం ఇచ్చిన వారికి బ్రహ్మకుమారిలు సర్టిఫికెట్ ని కూడా అందించారు.

# మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల పెనుభూతంగా తయారైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయాలని కోరుతూ జరిగేటటువంటి మహాధర్నా పోస్టర్ ను పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు నరసయ్య, జి హెచ్ ఎస్ టేకులపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సెప్టెంబర్ 1న పీఆర్టీయూ టీఎస్ సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ హైదరాబాద్లో జరిగే మహాధర్నాను ఉద్యోగ ఉపాధ్యాయులందరూ




పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రవీందర్, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, మండల నాయకులు రమణ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పాలన





### రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలిన సీఎం రేవంత్

### ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందే

### బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్

### ప్రదర్శన తాసిల్దార్‌కు వినతిపత్రం

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పాలన నడుస్తుందని ప్రజా పాలన పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకు ఉందని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్ విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చే విషయంలో నిర్లక్ష్య వైఖరి విడనాడి ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ వెళ్లే సెంటర్ నుండి బిజెపి ఆధ్వర్యంలో ప్రదర్శనగా బయలుదేరి మండల తాసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం తాసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జీవికే మనోహర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. రైతుల సంక్షేమాన్ని సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారన్నారు. వ్యవసాయ పంటలకు యూరియాను సరిపడా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఏరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం బాధాకరమన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ మైలారం రాగి గనులను పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. అంబ సత్రం భూములకు హక్కు పత్రాలను కల్పించాలన్నారు. కారుకొండ, సీతారాంపురం సమీపంలో పెద్ద వాగుపై చెక్ డాం నిర్మించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించాలని కోరారు. రేగళ్ల పరిధిలో గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఆర్లగండి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలన్నారు. కొత్తూరు రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రతీ నెల రూ.2500, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని కోరారు. రైతులకు, కౌలు రైతులకూ ఎకరానికి రూ.15వేలు , వ్యవసాయ కూలీలకు రూ.12వేలు , వరి పంటకు రూ.500 బోనస్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, విద్యార్థులకు రూ 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలన్నారు. రూ.4000 నెల వారీ పెంచిన పెన్షన్లు ఇవ్వాలన్నారు. రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పకడ్బందీగా అమలు చేయాలన్నారు. సర్పంచుల కాలం ముగియడంతో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాల్లో పారిశుధ్యం దారుణంగా తయారైందని మండిపడ్డారు. ప్రతినెల పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పైడిపాటి రవీందర్. జల్లారపు శ్రీనివాసరావు. టౌన్ ప్రెసిడెంట్ సాగర్. రెడ్డి. జీవీకే శివ. బడిషా శివాజీ. నవీన్ కుమార్. కవిత. రమాదేవి. గౌరీ సంపత్. సాంబశివరావు. రాము. వెంకన్న. అరుణ. ధనలక్ష్మి. కళావతి.బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 12న సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నాను జయప్రదం చేయండి

### సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్ )-** సెప్టెంబర్ 12న సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నాను జయప్రదం చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్పిలుపునిచ్చింది. శనివారం కొత్తగూడెం ఎంసీ (మిలీనియం సి-క్వార్టర్స్) కార్మికవాడలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికేఎంఎస్, బిఎంఎస్) ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సభకు యూనియన్ సీనియర్ నాయకురాలు పుష్పకుమారి అధ్యక్షత వహించగా, ప్రధాన వక్తగా యూనియన్ కార్యదర్శి పి. మాధవ నాయక్ పాల్గొని కార్మికుల సమస్యలపై విస్తృతంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి, కోల్ ఇండియా, నైవేలి సంస్థల పరిరక్షణకై దేశవ్యాప్తంగా జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు నాలుగు దశల్లో కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆ కార్యక్రమాల భాగంగానే ఈ బహిరంగ సభను ఏర్పాటు చేశామని తెలిపారు.సింగరేణి పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటంలో కార్మికులు ఐక్యంగా మద్దతు తెలుపుతూ, సెప్టెంబర్ 12న హెడ్ ఆఫీస్ ముందు జరగనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహాధర్నాకు బి ఎమ్మెస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.పార్లమెంటులో కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో, జెన్కో వద్ద సింగరేణికి రావలసిన రూ 42,739 కోట్లు బకాయిలు ఉన్నాయని వెల్లడించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ బకాయిలను వసూలు చేయడంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ , ప్రాతినిధ్య సంఘం ఐఎన్ టియూసి పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కాబట్టి బిఎంఎస్ చేస్తున్న పోరాటానికి కార్మికులు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.సింగరేణిలో సమస్యలు గుట్టలుగా పేరుకుపోయాయని, గత ఏడాది నుండి ట్రాన్స్ఫర్లు నిలిపివేయడం వల్ల కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు.హాస్పిటల్ ఉద్యోగులు, ఫార్మసిస్టులు, ఎక్స్రే టెక్నీషియన్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, క్లర్కులు, ట్రేడ్స్ మెన్లు, డిప్లొమా హోల్డర్లకు క్యాడర్ స్కీమ్ అమలు చేయడంలో వైఫల్యంపై ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు మెరుగైన క్యాడర్ స్కీమ్, సొంత ఇల్లు పథకం అమలు, పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ రీయింబర్స్మెంట్ వంటి అనేక సమస్యల పరిష్కారాన్ని దేశవ్యాప్తంగా బి ఎం ఎస్ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అన్ని సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 12న జరగబోయే మహాధర్నాను ప్రతి కార్మికుడు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, ఉపాధ్యక్షులు రాం సింగ్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జీవీ కృష్ణారెడ్డి, జి. వెంకట రెడ్డి, అమీరిశెట్టి నాగేశ్వరరావు, ఎం. శ్రీనివాస్, కె. ప్రకాష్, ఠాగూర్, చంద్రశేఖర్, పద్మజ (స్టాఫ్ నర్స్), కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ సెక్రటరీ ఇనుపనూరి నాగేశ్వరరావు, మెయిన్ హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ శ్రవణ్ కుమార్, పివికే పిట్ సెక్రటరీ ధారావత్ నాగేశ్వరరావు, మెయిన్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ రాజేష్, ఆటో వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ వడ్డీ కాసులు, గోపి కృష్ణ, సుధాకర్, ఎంసీ కాలనీ నివాసులు, మహిళా ఉద్యోగులు, ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సులు, క్లర్కులు, హెడ్ ఆఫీస్ పిఏలు, సూపరిండెంట్లు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం సివిల్ డిపార్ట్మెంట్‌లో ఐఎన్టీయూసీ సమావేశం

### కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి

### కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో శనివారం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు వైస్ ప్రెసిడెంట్ రజాక్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యోగుల పలు సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు.136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా రూ 5 వేలు ఇప్పించిన ఘనత సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఐఎన్టీయూసీ యూనియన్ దేనని తెలియజేశారు.కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఐఎన్టీయూసీ యూనియన్ కృషినీ గుర్తించి యూనియన్‌కు మద్దతుగా ఉండాలని కోరారు. ఏరియాలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై జనరల్ మేనేజర్ శాలెం రాజు, ఏ.జీ.ఎం రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు. భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు పలు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ యూనియన్ కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొడిగ రాజేశ్వర్ రావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు గౌస్, సీతారామరాజు, ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్, ఆర్. సి.హెచ్.పి పిట్ సెక్రటరీ శంకర్ బాబు, సిహెచ్.కుమార్ స్వామి, రామవరం ఇన్చార్జ్ బాను కమల్, టి.వెంకటేశ్వర్లు, అమర్ లాల్మ, బండారి కొమరయ్య, శ్రీపాల్ రెడ్డి, రాజేందర్, ఐ.శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, కోరి, కొలుగురి శ్రీనివాస్, దులం ప్రవీణ్, కాంటాక్ట్ కార్మికులు యాకయ్య, శంకర్, దుర్గ ప్రసాద్ , మిరియాల శ్రీనివాస్, సంజయ్, ఇబ్రహీం, విజయ్ , శ్రీనివాస్, పవన్, క్రాంతి కుమార్, జ్యోతి, చిన్ని, ఆదాము, హుస్సేన్, రాజు, రవి, స్వామి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు సాబీర్ పాషాకు పార్టీలో కీలక పదవి

### రాష్ట్ర కార్యవర్గలో మూడవసారి చోటు దక్కటం హర్షనీయం

### సాబీర్ పాషాకు శుభాకాంక్షలు తెలిపిన యూసుఫ్



**కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య (మేజర్ న్యూస్)-** సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా భద్రాది కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు ఎన్నికకాగా జిల్లా నుంచి ముగ్గురికి రాష్ట్ర కార్యవర్గం నుంచి మరోసారి చోటు దక్కింది. జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికకాగా మరో పదిమందికి రాష్ట్ర సమితీలో చోటు దక్కింది. ఈ సందర్భంగా సిపిఐ 3 టౌన్ ఏరియా కార్యదర్శి మహమ్మద్. యూసుఫ్ పూల బొకే ఇచ్చి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం యూసుఫ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు నిరంతరం అండగా నిలిస్తూ వారి సమస్యల సాధన కోసం అజరామరమైన కృషి చేస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీని సాబీర్ పాషా చాకచక్యంగా నడిపిస్తూ పార్టీ ప్రజాసంఘాల నాయకుల కార్యకర్తల మన్ననలు పొందుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. పేద ప్రజల పక్షాన నిలిచి సమరశీల పోరాటాలు కొనసాగిస్తూ ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## మట్టి విగ్రహాలు వాడుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం

### డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపు




**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ విజ్ఞప్తి చేశారు. శనివారం కొత్తగూడెం లో జరిగిన భారత ప్రజాతంత్ర యోజన సమాఖ్య డివైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల జలమార్గాలు, చెరువులు, వాగులు, నదులు తీవ్రంగా కలుషితం అవుతున్నాయన్నారు. ఆ రసాయనాల ప్రభావం వల్ల చేపలతో పాటు నీటి జీవ వ్యవస్థ మొత్తం నాశనమవుతోందన్నారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి విగ్రహాల వినియోగం తప్పనిసరి అని తెలిపారు. విగ్రహాల రూపకల్పనలోనూ, వాటి వినియోగంలోనూ స్థానిక కూలీలు, శిల్పులు, మట్టి కార్మికులు ఆధారపడతారని, మట్టి విగ్రహాలు వాడటం వల్ల వారికి ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో యువతను పర్యావరణ పరిరక్షణలో ముందుండి అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటా మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోట రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాలంగి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్పిసి వేతనాలు అమలు చేయాలి

**ఇల్లందు, సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) –** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని ఎస్ సి సి డబ్ల్యూ అధ్యక్షులు ఎండి రాశుద్దిన్, రీజియన్ అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఇల్లందు జే కే సివిల్ కాంట్రాక్ట్ అడ్డవద్ద ఆయన అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీలో మాట్లాడారు. 2013లో ఐదు జాతీయ సంఘాలు కోల్ ఇండియా యాజమాన్యం ఒప్పందం ప్రకారం సింగరేణిలో హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలో ఈ వేతనాలు అమలవుతున్నాయని సింగరేణిలో జాతీయ సంఘాల మెతక వైఖరి వల్ల అమలు కావడం లేదని విమర్శించారు. ఈ సంవత్సరం లాభాల వాటలో 15శాతం బోనస్ కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేసారు .కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల, చట్టబద్ధహక్కులు,సమాన పనికి సమాన వేతనం, సమస్యల సాధనకై సెప్టెంబర్ 7న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేస్తున్నామని ఈ సదస్సుకు సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కార్మిక వర్గాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు,కార్మికులు పాల్గొన్నారు.

## శాస్త్రీయవిద్యావిధానంపైఉద్యమాలను నిర్మించాలి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్యు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో శాస్త్రీయ విద్యా విధానంపై ఉద్యమాలు నిర్మించాలని శనివారం జిల్లా నాయకులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల నాయకులు ఎ .లోకేష్.అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి జె. గణేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై, మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయని, సామాజిక అంశమైన విద్యను ,వ్యాపార సరుకుగా మారుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం, ప్రైవేటు, యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన, పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని, కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట, విద్యార్థులను పరుగులు పెట్టించి,మానసిక వత్తిడికి గురి చేస్తున్నారన్నారు. విద్యారంగంలోని సమస్యలపై ,పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సభలో నాయకులు ఎ. లోకేష్, బి. ప్రశాంత్, రాజేశ్వరి, ఉష, దీపిక, సాయి కిరణ్ ,ఎం. ఉపేందర్, తిలక్ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో మొద్దులగూడెం ముందంజ





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొద్దులగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలు, పార్టీ కార్యక్రమాల ప్రచారంలో చురుకుగా పాల్గొంటూ ముందువరుసలో నిలుస్తోంది. పార్టీ చేపట్టిన 'ఇంటింటికి కాంగ్రెస్' కార్యక్రమం దీనికి ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు నిజంగా పేదలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్నారు. అంతేకాకుండా, పథకాలు అందని వారి వివరాలను సేకరించి, వాటిని వారికి అందేలా చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన వల్ల ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించడం సాధ్యమవుతోంది.

### ప్రజలకు చేరువవుతున్న ప్రభుత్వ పథకాలు

కాంగ్రెస్ పార్టీ తమ ప్రచారంలో పలు కీలక పథకాలపై దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా, వీధివీధిలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రజలకు పథకాల గురించి తెలియజేసారు. రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల లోపు ఉచిత గృహ విద్యుత్, రైతులకు ఉచిత వ్యవసాయ విద్యుత్, సన్న వడ్లకు రూ. 500 బోనస్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ ప్రచారం ద్వారా ప్రజలు తమకు ఏ పథకాలు వర్తిస్తాయో తెలుసుకుని, వాటిని సద్వినియోగం చేసుకునే అవకాశం లభిస్తుంది. సంక్షేమ పథకాలతో పాటు, పార్టీ మరిన్ని




ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపడుతోంది. ప్రతి గ్రామంలో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయడం వంటి పనులు దీనికి ఉదాహరణ. అలాగే, ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం ఆర్ఎఫ్ ), ఎల్ఓసి వంటి వాటి గురించి ప్రచారం చేస్తూ, అవసరమైన వారికి సహాయం అందేలా చూస్తున్నారు. ఈ సమగ్రమైన ప్రచార పద్ధతులు, ప్రజా సంక్షేమం పట్ల పార్టీకున్న నిబద్ధత మొద్దులగూడెం కాంగ్రెస్ పార్టీని స్థానికంగా బలోపేతం చేశాయి. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావడమే కాకుండా, వారిలో పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచడంలో కూడా ఈ కృషి ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ బాల శ్రీధర్, యూత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎస్కే కాసిం అనంతుల అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పడకి వేసిన పారిశుధ్య పనులను వేగవంతం చేయాలి




సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు కల్లూరి.కిషోర్

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** గ్రామాలలో పడక వేసిన పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు కల్లూరి.కిషోర్ కోరారు. పాల్వంచలో సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పాల్వంచలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ ఎంపీడిఓ కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలను జరపకుండా ఓటమి భయముతో పెండింగ్ చేస్తూ వస్తూ ఉన్నదన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయక గ్రామాలలో శానిటేషన్ పనులు మొత్తం పడక వేసిన పరిస్థితి నెలకొని ఉందని , దీని మూలంగా గ్రామాలలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి వాసనతో కంపు కొడుతున్నటువంటి తరణం నెలకొని ఉందన్నారు. ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విష జ్వరాలతో, మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్ వంటి వివిధ వ్యాధులతో ఇబ్బంది వడుతున్నటువంటి పరిస్థితుల్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రామస్థాయి నుండి సర్వేలు నిర్వహించిందని తెలిపారు. ఈ సమస్యల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ద్వంద వైఖరిని విడనాడి ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలన్నారు. సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిందని రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి మాటలలో ఏమాత్రం నిజాయితీ లేదని, మల్టీపర్పస్ వర్కర్లకు కనీసం జీతాలు కూడా చెల్లించే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీకి నిధులు లేక కనీసం బ్లీచింగ్ పౌడర్లు, దోమల నివారణ ఫాగింగ్లు చేయించే పరిస్థితి లేదని, వివిధ పంచాయతీలో ట్రాక్టర్లు రిపేర్లు ఉన్నాయక చెత్తాచెదారం పేర్కపోయినటువంటి పరిస్థితి నెలకొని ఉందని, అందుకనే స్తానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. అప్పటివరకు మండల అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు తక్షణమే గ్రామాలలో దృష్టిని కేంద్రీకరించి గ్రామాలలో పేర్కొన్న చెత్తచెదారాన్ని తొలగించి శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేసారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాల్వంచ పట్టణ కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల. రమేష్, జిల్లా నాయకులు వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.